మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 93 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

మంగళవారం 02 జూలై 2024



# త్వరలో మంత్రి వర్గ విస్తరణ

**- గవర్నర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటి**
**- కేంద్రమంత్రి పీయూష్‌గోయల్‌తో సీఎం సమావేశం**
**- పలు అంశాలు చర్చ**



హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్ర కేబినెట్ ను విస్తరించొచ్చు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ సోమ వారం కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సిఎం భేటీ అయ్యారు.

మిగతా 2లో..

# ఆ బాలుడికి చికిత్స అందించండి

**- క్యాన్సర్ బాధితుడు మహ్మద్ అదిల్ అహ్మద్‌కు వైద్య తక్షణమే వైద్యసహాయం అందించాలి - సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**




హైదరాబాద్, (ప్రజా మంటలు): వరంగల్ క్యాన్సర్ బాధిత బాలుడు మహ్మద్ అదిల్ అహ్మద్ చికిత్సకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వరంగల్‌లో తనను కలవలేక పోయిన ఆ బాలుడి విషయమై స్పందించిన సీఎం రేవంత్, అహ్మద్‌కు వైద్య తక్షణమే వైద్య సహాయం అందించాలని సీఎంవో అధికారులను ఆదేశించారు. సీఎం సూచనలతో బాలుడి కుటుంబ సభ్యులతో సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్ ఫోన్‌లో మాట్లాడారు. నెలరోజుల కిందట అదిల్ అహ్మద్ చికిత్స కోసం

మిగతా 2లో..

# ‘బీజేపీ హిందువులకు వ్యతిరేకం’..

## రాహుల్‌గాంధీ..



**లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం**

**బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ తీవ్ర విమర్శలు**

**శివుడి ఫోటో చూపిస్తూ.. శివుడి నుంచి ప్రేరణ పొందా**

**దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరోణకు కృషి చేసింది**

**నోట్ల రద్దు, జిఎస్టీతో దేశం అతలాకుతలం**

**నీట్ పరీక్షలో అవతవకలపై ఎందుకు చర్చించరు**

**అధికార బిజెపిని ఏకి పారేసిన విపక్షనేత రాహుల్**

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగంపై రచ్చ రాజుకుంది. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా తన తొలి ప్రసంగంతోనే బీజేపీపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. శివుడి నుంచి తాను ప్రేరణ పొందానని , శివుడి ఫోటోను రాహుల్ గాంధీ లోక్‌సభలో చూపించారు. అయితే స్పీకర్ అభ్యంతరం తెలిపారు. శివుడి ఫోటోను చూపిస్తే తప్పవుతుందా..? అని రాహుల్ ప్రశ్నించారు. శివుడు శాంతికి ప్రతీక, హింసకు వ్యతిరేకమని.. బీజేపీ హిందువులకు వ్యతిరేకమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రాహుల్. భగవాన్ శివుడి నుంచి తాను ప్రేరణ పొందినట్టు తెలిపారు. దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపేర్కొన్నారు. భారత్ అనే భావన, రాజ్యాంగంతోపాటు భాజపా ఆలోచనలను ప్రతిఘటించిన లక్షలాదిమందిపై గత పదేళ్లలో క్రమపద్ధతిలో దాడి జరిగిందని ఆరోపించారు. తానూ బాధితుడినేనని.. తనపై 20కిపైగా కేసులు మోపారన్నారు. నాకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. నా ఇల్లు తీసేసుకున్నారు. ఈడీ ఆధ్వర్యంలో 55 గంటల పాటు విచారణ ఎదుర్కొన్నా అని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉండటం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొంటూ.. అధికారంలో కంటే ఇదే ఎక్కువ విలువైనదని, ఇందులో 'సత్యం' ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ మాట్లాడుతుండగా ప్రధాని సహా భాజపా ఎంపీలు పదే పదే అభ్యంతరం తెలపడం గమనార్హం. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, భాజపాపై విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ.. సభలో కొన్ని ఫొటోలను చూపించారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. హిందువులను హింసావాదులుగా రాహుల్ పేర్కొనడం ఆమోదనీయం కాదని

# అమల్లోకి వచ్చిన కొత్త న్యాయచట్టాలు

**- రాజధాని ఢిల్లీలో తొలి కేసు నమోదు**



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత కింద తొలి కేసు నమోదైంది. న్యూదిల్లీ రైల్వే స్టేషన్ పరిధిలోని ఓ వీధి వ్యాపారిపై కొత్త క్రిమినల్ కోడ్‌లోని సెక్షన్ 285 కింద పోలీసులు ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దేశ రాజధానిలో ఒక వీధి వ్యాపారి రోడ్డుపై వాటర్ బాటిళ్లు, గుట్కా, బీడీ,

మిగతా 2లో..

# రాహుల్ ప్రసంగంపై ప్రధాని మోదీ అభ్యంతరం



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారత్ అనే భావన, రాజ్యాంగంతోపాటు భాజపా ఆలోచనలను ప్రతిఘటించిన లక్షలాదిమందిపై గత పదేళ్లలో క్రమపద్ధతిలో దాడి జరిగిందని ఆరోపించారు.తానూ బాధితుడినేనని.. తనపై 20కిపైగా కేసులు మోపారన్నారు. “నాకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. నా ఇల్లు తీసేసుకున్నారు. ఈడీ ఆధ్వర్యంలో 55 గంటల పాటు విచారణ ఎదుర్కొన్నా” అని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉండటం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొంటూ.. అధికారంలో కంటే ఇదే ఎక్కువ విలువైనదని, ఇందులో ‘సత్యం’ ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ మాట్లాడుతుండగా ప్రధాని సహా భాజపా ఎంపీలు పదే పదే అభ్యంతరం తెలపడం గమనార్హం.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, భాజపాపై విమర్శలు గుప్పించిన

మిగతా 2లో..

# రాహుల్ హిందువులను కించపర్చలేదు


**- లోక్‌సభలో ప్రసంగాన్ని సమర్థించిన ప్రియాంక**



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): రాహుల్ గాంధీ హిందువులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ ఆయన క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీకి ఆయన సోదరి ప్రియాంక గాంధీ మద్దతుగా నిలిచారు. తన సోదరుడు ఎప్పుడూ హిందువులను కించపరచడుని, రాహుల్ కేవలం బీజేపీ, ఆ పార్టీ నేతల గురించి మాత్రమే మాట్లాడారంటూ ప్రియాంక మద్దతుగా నిలిచారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా తన మొదటి ప్రసంగంలో కేంద్రంలోని ఎన్‌డిఎ సర్కార్ పై తీవ్రస్థాయిలో రాహుల్ గాంధీ ఫైరయ్యారు. అయితే రాహుల్ తన ప్రసంగంలో హిందువులని చెప్పుకునే బీజేపీ నేతలు హింసను ప్రేరేపిస్తుందని, హిందుత్వం పేరుతో దేశ ప్రజలను బీజేపీ భయపెడుతుందంటూ ఆయన చేసిన

మిగతా 2లో..

## ప్రజా నాడి




# మరోసారి కవితకు చుక్కెదురు

**- బెయిల్ పిటిషన్ తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు - సుప్రీంను ఆశ్రయించే యోచనలో లాయర్లు**



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): ఢిల్లీ హైకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురైంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ ఆశలపై ఢిల్లీ హైకోర్టు నీళ్లు చల్లింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం బెయిల్

మిగతా 2లో..

# కేసీఆర్ పిటిషన్ కొట్టివేత

**- విచారణకు హాజరు కావాల్సిందే**
**- హైకోర్టు హుకుం**



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఎదురుదెబ్బ తగిలింది. విద్యుత్ విచారణపై వేసిన కమిషన్ ను రద్దు చేయాటంలూ కేసీఆర్ వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ప్రభుత్వ వాదనలకు న్యాయస్థానం ఏకీభవించింది. విద్యుత్ అవకతవకలపై జ్యుడిషియరీ కమిషన్ విచారణపై

మిగతా 2లో..

## తెరుచుకున్న బాబ్లీ గేట్లు

నిజామాబాద్ (ప్రజా మంటలు): శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువన మహా రాష్ట్రలో నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను సోమవారం ఎత్తారు. జూలై 1 నుంచి అక్టోబర్ 28 వరకు గేట్లు తెరిచి ఉంచాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులమేరకు గేట్లను లేపారు. తెలంగాణ, మహారాష్ట్రతో పాటు సీడ బ్ల్యూసీ ప్రతినిధుల సమక్షంలో14 గేట్లను తెరిచారు. బాబ్లీలో ఉన్న 0.2 టీఎంసీల నీరు దిగువకు వస్తున్న దని ఎస్సారెస్పీ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్ గుప్త, సీడబ్ల్యూసీ ఈఈ వెంకటేశ్వర్లు, నాందేడ్ ఈఈ చక్రపాణి, ఏఈఈ బన్సద్, ఏఈఈ వంశీ, సతీష్ ఉన్నారు.

# ఉత్తరాదిలో కుండపోత

**- ఏడు రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్**



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): ఉత్తరభారతాన్ని వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. రవాణా ఎక్కడికక్కడ స్తంభించి పోతోంది.ఇదే పరిస్థితి మరికొన్ని రోజుల పాటు కొనసాగే అవకాశాలున్నాయని భారత వాతావరణశాఖ తాజాగా వెల్లడించింది. వర్షపాతం అధికంగా నమోదయ్యే అవకాశమున్న ఏడు రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# 'బీజేపీ హిందువులకు వ్యతిరేకం'..

దుయ్యబట్టారు. అటు కేంద్ర మంత్రి అమిత్ షా సైతం విపక్ష నేత క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక
అల్లర్లకు కారకులైన వారికి.. అహింస గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. అయితే.. తాను భాజపాను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశానని.. ఆ పార్టీ, ఆర్ఎస్ఎస్‌లే మొత్తం హిందూ సమాజం కాదని రాహుల్ తెలిపారు. అన్ని మతాలు ధైర్యం, నిర్భయత, అహింస సందేశాలను చాటి చెబుతున్నాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగంలో నీట్, అగ్నివీర్‌ల ప్రస్తావన లేదు. ప్రొఫెషనల్ పరీక్ష అయిన 'నీట్'ను కమర్షియల్‌గా మార్చారు. గతంలో తీసుకొచ్చిన రైతు చట్టాల వల్ల 700 మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. వారికి సంతాపంగా సభలో మౌనం కూడా పాటించలేదు. భాజపా హయాంలో సంస్థలు నిర్వీర్యమయ్యాయి. దేవుడితో ప్రత్యక్షంగా మాట్లాడతానని స్వయంగా ప్రధాని చెప్పారు. భాజపా ప్రభుత్వం.. జమ్మూకశ్మీర్‌ను రెండు ముక్కలు చేసింది. అల్లర్లతో మణిపుర్ అట్టుడికి పోయినా.. ఇప్పటివరకు ప్రధాని వెళ్లలేదు. అక్కడ నా కళ్లముందే పిల్లలపై బుల్లెట్ల వర్షం కురిసింది. నోట్ల రద్దు వల్ల యువత ఉపాధి కోల్పోయింది. జీఎస్టీ వల్ల వ్యాపారులు, ప్రజలు అనేక బాధలు పడ్డారు. వీటి వల్ల దేశప్రజలకు కలిగిన లాభం ఏంటని విపక్షనేత రాహుల్ ప్రశ్నించారు. హిందుత్వ పేరుతో దేశ ప్రజలను బీజేపీ భయపెడుతోందని మండిపడ్డారు. ప్రధాని మోదీ మణిపూర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం జరుగుతుందన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. బడా పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. తాను దేవుడితో నేరుగా మాట్లాడతానని మోదీ చెప్పారు.. నోట్ల రద్దు చేయాలని దేవుడే మోదీకి చెప్పి ఉంటారంటూ రాహుల్ పేర్కొన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను సర్వనాశనం చేశారని.. ఉద్యోగాలు లేక యువత అల్లాడుతోందన్నారు. అగ్నివీర్ పథకంపై తీవ్ర విమర్శలు చేశారు. అగ్నివీర్ జవాన్లు యుద్ధంలో చనిపోతే అమర జవాన్ హోదా లభించదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామన్నారు. ఈ సారి గుజరాత్ లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని.. రాసిపెట్టుకోండంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రైతులను పట్టించుకోలేదని.. 700 మంది చనిపోయారని తెలిపారు. అయోధ్యలో భూముల్ని లాక్కొని విమానాశ్రయం నిర్మించారంటూ ఆరోపించారు. అయోధ్య బీజేపీ సొత్తు కాదని,.. ఇదే అంశాన్ని ప్రజలు ఎన్నికల్లో ప్రూవ్ చేసారని అన్నారు.అయోధ్యలో ప్రజల్ని మందిరం దగ్గరకు కూడా రానివ్వలేదని మండిపడ్డారు. అయోధ్య ఓపెనింగ్ కి కార్పొరేట్ పెద్దలను మాత్రమే ఆహ్వానించారని అన్నారు.అక్కడ అంబానీ, అదానీలు మాత్రమే ఉన్నారని అన్నారు. రామజన్మ భూమి బీజేపీకి మాత్రమే సొంతం కాదని ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. మోడీ వారణాసిలో బతికి బయటపడ్డారని అన్నారు. హిందూ సమాజం అంటే బీజేపీ, ఆర్ఎస్సెస్ మాత్రమే కాదని అన్నారు. హిందూ సమాజం అంటే ఒక్క మోడీనే కాదని, సభలో ఉన్నవారు, బయట ఉన్నవారంతా హిందువులే అని అన్నారు. కాగా.. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. తన మైక్‌ను ఎందుకు కట్ చేస్తున్నారని రాహుల్ ప్రశ్నించారు. రాహుల్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ , అమిత్‌షా మండిపడ్డారు. దేశ ప్రజలను ఎమ్జర్గ÷న్సీ పేరుతో జైల్లో పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు అమిత్‌షా. సిక్కుల ఊచకోతను మర్చిపోయారా అని రాహుల్‌ను ప్రశ్నించారు. రాహుల్ తన వ్యాఖ్యలకు దేశ ప్రజలకు , హిందువులకు క్షమాపణ చెప్పాలన్నారు.
రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీలు అభ్యంతరం తెలిపారు.. రాహుల్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ ఎంపీ దూబే స్పీకర్ ను కోరారు.

## రాహుల్ ప్రసంగంపై ప్రధాని మోదీ అభ్యంతరం

రాహుల్ గాంధీ.. సభలో కొన్ని మతపరమైన ఫొటోలను చూపించారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. హిందువులను హింసావాదులుగా రాహుల్ పేర్కొనడం ఆమోదనీయం కాదని దుయ్యబట్టారు. అటు కేంద్ర మంత్రి అమిత్ షా సైతం విపక్ష నేత క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు కారకులైన వారికి.. అహింస గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. అయితే.. తాను భాజపాను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశానని.. ఆ పార్టీ, ఆర్ఎస్ఎస్‌లే మొత్తం హిందూ సమాజం కాదని రాహుల్ తెలిపారు. అన్ని మతాలు ధైర్యం, నిర్భయత, అహింస సందేశాలను చాటి చెబుతున్నాయన్నారు."రాష్ట్రపతి ప్రసంగంలో నీట్, అగ్నివీర్‌ల ప్రస్తావన లేదు. ప్రొఫెషనల్ పరీక్ష అయిన 'నీట్'ను కమర్షియల్‌గా మార్చారు. గతంలో తీసుకొచ్చిన రైతు చట్టాల వల్ల 700 మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. వారికి సంతాపంగా సభలో మౌనం కూడా పాటించలేదు. భాజపా హయాంలో సంస్థలు నిర్వీర్యమయ్యాయి. దేవుడితో ప్రత్యక్షంగా మాట్లాడతానని స్వయంగా ప్రధాని చెప్పారు. భాజపా ప్రభుత్వం.. జమ్మూకశ్మీర్‌ను రెండు ముక్కలు చేసింది. అల్లర్లతో మణిపుర్ అట్టుడికిపోయినా.. ఇప్పటివరకు ప్రధాని వెళ్లలేదు. అక్కడ నా కళ్లముందే పిల్లలపై బుల్లెట్ల వర్షం కురిసింది. నోట్ల రద్దు వల్ల యువత ఉపాధి కోల్పోయింది. జీఎస్టీ వల్ల వ్యాపారులు, ప్రజలు అనేక బాధలు పడ్డారు. వీటి వల్ల దేశప్రజలకు కలిగిన లాభం ఏంటి?" అని ప్రశ్నించారు.

## రాహుల్ హిందువులను కించపర్చలేదు

కామెంట్స్ దూమారం రేపాయి. అయితే రాహుల్ చేసిన కామెంట్స్ పై ప్రధాని మోదీ సీరియస్ అయ్యారు. హిందు సమాజాన్ని మొత్తం హింసావాదులతో పోల్చడం సీరియస్ మ్యాటర్ అని అన్నారు. దీనికి మోదీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిస్తే మొత్తం హిందు సమాజం అవ్వదు అని రాహుల్ కౌంటర్ ఇచ్చారు. దీంతో లోక్ సభ రసాభసాగా మారింది.

## త్వరలో మంత్రి వర్గ విస్తరణ

రానున్న కొన్ని రోజుల్లో కేబినెట్ విస్తరణ ఉండనున్నదన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ముఖ్యమంత్రి గతవారం ఢిల్లీకి వెళ్లి అక్కడ కాంగ్రెస్ ప్రధాన నాయకులతో కేబినెట్ విస్తరణ గురించి చర్చించారని తెలిసింది. ఐదు నుంచి ఆరుగురు మంత్రులను కేబినెట్ లోకి తీసుకోవడం ఖరారయిందని తెలుస్తోంది. మంత్రి పదవులు వస్తాయని చాలా మంది గత ఆరు మాసాలుగా ఎదురుచూస్తున్నారు.రేవంత్ రెడ్డి, ఆయన 11 మంది కేబినెట్ కొలీగులు 2023 డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్రానికి గరిష్ఠంగా 18 మంది మంత్రులు ఉండొచ్చు.ఇదిలావుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నఅసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టనున్న బిల్లుల గురించి గవర్నర్‌కు వివరించారని తెలుస్తోంది. ఈ సందర్భంగా నామినేటెడ్ ఎంఎల్‌సిల అంశం కూడా చర్చకు వచ్చిందని తెలుస్తోంది. గత మార్చిలో తెలంగాణ హైకోర్టు గవర్నర్ కోటా కింద నామినేట్ అయిన ఎం.కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ నామినేషన్లను కొట్టేసింది. గవర్నర్ ఉత్తర్వును 2023 సెప్టెంబర్ 19న హైకోర్టు కొట్టేసింది. బిఆర్ఎస్ నాయకులు శ్రవన్ దాసోజు, కె. సత్యనారాయణ నామినేషన్లను తిరస్కరించింది. ఆ తర్వాత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, గవర్నర్ కోటా కింద వారి నామినేషన్లను తిరస్కరించారు. గవర్నర్ ఉత్తర్వులను సవాలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు హైకోర్టులో రిట్ పిటీషన్లను దాఖలు చేశారు. గవర్నర్ ఎంఎల్ సిలను నియమించేలా వారు అప్పీలు చేసుకున్నారు. ఈ క్రమంలో సిఎం భేటీలో ఈ అంశాలు కూడా చర్చించి ఉంటారని భావిస్తున్నారు. ప్రధానంగా కేబినేట్ భేటీ, అసెంబ్లీ సమావేశలు, నామినేటెడ్ ఎమ్మెల్సీల అంశాలను చర్చించి ఉంటారని అనుకుంటున్నారు.

**పీయూష్‌గోయల్‌తో సీఎం రేవంత్ సమావేశం**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను సీఎం రేవంత్ తన నివాసానికి ఆహ్వానించారు. ఈక్రమంలో జూలై 1వ తేదీ సోమవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి వచ్చిన కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర ఐటీ శాఖమంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి చర్చించినట్లు తెలుస్తోంది.

## మరోసారి కవితకు చుక్కెదురు

ఇచ్చేందుకు నిరాకరించింది. కవిత దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లనూ కోర్టు తిరస్కరించింది. లిక్కర్ స్కాం విచారణలో భాగంగా కవితను ఇప్పటికే ఈడీ, సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపి తీర్పు వెలువరించారు. ఈడీ, సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకొని కవితకు బెయిల్ ఇవ్వడానికి న్యాయమూర్తి నిరాకరించారు. ఈ కేసులో ఆమెను మార్చి 15న ఈడీ, ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఈడీ, సీబీఐ కేసులో అరెస్టై.. తీహార్ జైల్లో ఉన్న కవిత ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిగింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో కవిత సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ, ఈడీ, సీబీఐ కేసుల్లో మే 6న కవిత బెయిల్ పిటిషన్లను ట్రయల్ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఢిల్లీ లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంటూ బెయిల్ నిరాకరించింది. మార్చి 16న లిక్కర్ పాలసీ ఈడీ కేసులో, ఏప్రిల్ 11న సీబీఐ కేసులో కవిత అరెస్టయిన సంగతి తెలిసిందే.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. పీఎంఎల్ఏ సెక్షన్-19 ప్రకారం.. కవిత అరెస్ట్ చట్ట విరుద్ధమని, ఆమె రూ.100 కోట్లు చెల్లించినట్లు ఎక్కడా ఆధారాలు లేవని ఆమె తరపు న్యాయవాది కోర్టులో గట్టిగా వాదించారు. ఈ మేరకు ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ, సీబీఐలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈడీ .. సీబీఐ వాదనలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు కవిత బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.

## కేసీఆర్ పిటిషన్ కొట్టివేత

### - విచారణకు హాజరు కావాల్సిందే

### - హైకోర్టు హుకుం

కేసీఆర్ సవాల్ చేశారు. దీనిపై విచారించిన కోర్టు సోమవారం కేసీఆర్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వెలువరించింది. విద్యుత్ కొనుగోలు అవకతవకలపై జ్యుడిషియరీ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిషన్ విచారణను కేసీఆర్ సవాల్ చేశారు. ఇరువైపుల వాదనలూ విన్న న్యాయస్థానం ప్రభుత్వ వాదనలను సమర్థిస్తూ కేసీఆర్ పిటిషన్‌ను కొట్టేసింది. హైకోర్టులో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై మూడు రోజుల ముందే వాదనలు ముగిశాయి. అయితే ఆ రోజున హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి జారీ చేసిన నోటీసులు రద్దు చేయాలని కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. అసలు కేసీఆర్ పిటిషన్‌కు విచారణ అర్హత ఉందా లేదా అనే దానిపై వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. ఈ ఏడాది మార్చి 14న జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్-తెలంగాణ మధ్య విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ సంఘాన్ని నియమించింది. కమిషన్ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని ఇవాళ హైకోర్టు కొట్టివేసింది.

## ఉత్తరాదిలో కుండపోత



జారీ చేసింది. అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, పశ్చిమబెంగాల్, సిక్కిం, గుజరాత్, అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో ఈ నెల 4 వరకు హెచ్చరికలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. మరోవైపు హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, బిహార్, తమిళనాడు, మహారాష్ట్ర, గోవా తదితర రాష్ట్రాల్లో ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. జులై 5 వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని పేర్కొంది.రాబోయే నాలుగైదు రోజుల్లో భారత్‌లోని వాయవ్య, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో రుతుపవనాలు మరింత చురుగ్గా కదిలే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. వాతావరణశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. అరుణాచల్‌ప్రదేశ్‌లో జులై 1, 4, 5 తేదీల్లో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.త్రిపుర, పశ్చిమబెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో జులై 1, 2 తేదీల్లో భారీ వర్షాలు కురవొచ్చు.గుజరాత్‌లో జులై 1న, ఉత్తరాఖండ్‌లో జులై 2న, అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో 1, 2 తేదీల్లో భారీ వర్షపాతం నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.రాబోయే ఐదు రోజుల్లో వాయవ్య, మధ్య భారతంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముంది.కేరళ, లక్షద్వీప్, కోస్టల్ కర్ణాటక, కొంకణ్, గోవా, గుజరాత్‌లోని పలు ప్రాంతాల్లో రానున్న ఐదు రోజుల్లో మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయి.కోస్తా ఆంధ్ర, యానాం, మహారాష్ట్రలోని పలుప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.

# నీట్ రీ-టెస్ట్ ఫలితాలు విడుదల..

### - మారిన ర్యాంకుల జాబితా

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
వైద్య, విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షలో అక్రమాలు చోటుచేసుకోవడం తీవ్ర దుమారం రేపుతోంది.
ఈక్రమంలోనే గ్రేస్ మార్కులు పొందిన అభ్యర్థులకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వాటిని రద్దు చేసి ఇటీవల మళ్లీ పరీక్ష నిర్వహించారు. వారి ఫలితాలను జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ సోమవారం విడుదల చేసింది. దీంతోపాటు నీట్ యూజీ 2024 అభ్యర్థులందరి ర్యాంకులను సవరించినట్లు వెల్లడించింది. మొత్తం 1,563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించగా.. 813 మంది మాత్రమే హాజరయ్యారు. 750 మంది గైర్హాజరైనట్లు ఎన్‌టీఏ (ఔం) అధికారులు వెల్లడించారు. ఆ రీ-ఎగ్జామ్ ఫలితాలను తాజాగా విడుదల చేశారు. ఈ పరీక్ష ఫైనల్ ఆన్సర్ కీని నీట్ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించారు. ఈ ఫలితాల తర్వాత నీట్ యూజీ పరీక్ష రాసిన అందరి ర్యాంకులు మారినట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. సవరించిన స్కోర్ కార్డులను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. త్వరలోనే నీట్ కౌన్సెలింగ్ జరగనుంది. నీట్-యూజీ 2024 పరీక్షా ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపై అనుమానాలు వ్యక్తమైన విషయం తెలిసిందే. దీంతో కొందరు అభ్యర్థులు, పలు సంస్థలు కోర్టును ఆశ్రయించడంతో ఈ వివాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పరీక్ష రోజున కొన్ని కేంద్రాల్లో సమయం కోల్పోయిన అభ్యర్థులకు గ్రేస్ మార్కులు కలపడం కూడా వివాదాస్పదమైంది. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలవ్వగా.. గ్రేస్ మార్కులు కలిపిన అభ్యర్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇదిలాఉండగా.. నీట్ పరీక్షలో పేపర్ లీక్ జరిగిన ఆరోపణలు కూడా దుమారం రేపుతున్నాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది.




# ఐపీఎస్‌ల బదిలీ

### - మరో ఎనిమిది మందికి స్థానచలనం

హైదరాబాద్ (ప్రజా మంటలు):
తెలంగాణలో ఎనిమిది మంది ఐపిఎస్ అధికారులు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రంలో ఎనిమిది మంది ఐపీఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వీరిని బదిలీ చేస్తూ సీఎస్ శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా సుభాశ్ నియమితులయ్యారు. కొత్తగూడెం ఓఎస్టీగా పరితోష్ పంకజ్‌ను, ములుగు ఓఎస్టీగా మహేశ్ బాబా సాహెబ్ ను, గవర్నర్ ఓఎస్టీగా సిరిశెట్టి సంకీర్త్ నియమితులయ్యారు. భద్రాచలం ఏఎస్పీగా అంకిత్ కుమార్‌ను భైంసా ఏఎస్పీగా అవినాష్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. వేములవాడ ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డిని, ఏటూరునాగారం ఏఎస్పీగా శివమ్ ఉపాధ్యాయను నియమిస్తూ ఉత్వర్తులు జారీ అయ్యాయి.

## ప్రభుత్వ సలహాదారుగా శ్రీనివాసరాజు నియామకం

హైదరాబాద్ (ప్రజా మంటలు):
తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేఎస్ శ్రీనివాసరాజు నియమితులయ్యారు. మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారుగా ఆయన వ్యవహరించ నున్నారు. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవోగా సుదీర్ఘకాలంగా పనిచేసిన కేఎస్ శ్రీనివాసరాజు వీఆర్ఎస్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఏపీ ఐఏఎస్ క్యాడర్‌లో 2001 బ్యాచ్‌కు చెందిన ఆయన 2011లో వైజాగ్ డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న సమయంలో టీటీడీ జేఈవోగా నియమితులయ్యారు. ఏప్రిల్ 20వ తేదీన జేఈవోగా బాధ్యతలు తీసుకుని 2019 జూన్ వరకు ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఎనిమిదేళ్ల రెండు నెలలపాటు పనిచేశారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల్లో జేఈవోగా విధులు నిర్వహించి, టీటీడీలో తనదైన ముద్ర వేశారు.అయితే జగన్ ప్రభుత్వం వచ్చాక ఆయన ఇంటర్ కేడర్‌పై తెలంగాణ రాష్ట్రానికి వచ్చారు. తెలంగాణలో నాలుగేండ్ల పాటు రహదారులు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. మార్చి నెలతో డిప్యుటేషన్ గడువు ముగియడంతో పొడిగింపునకు క్యాట్‌ను ఆశ్రయించారు. అనుమతి రాకపోవడంతో ఏపీకి రాక తప్పలేదు. గత మే నెలలో ఏపీ సీఎస్‌కు రిపోర్టు చేశారు. టీటీడీ ఈవోగా వచ్చేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేసినా కూటమి ప్రభుత్వం శ్యామలరావును ఈవోగా నియమించింది. దీంతో ఈనెల 19వ తేదీన శ్రీనివాసరాజు వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో గత వారం ఆమోదం తెలుపుతూ ఏపీ ప్రభుత్వ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆ బాలుడికి చికిత్స అందించండి




బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి లక్ష రూపాయల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎల్వోసీ మంజూరు చేసింది. ప్రస్తుతం అదిల్ అహ్మద్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన వేముల శ్రీనివాస్ సీఎంఆర్ఎఫ్ కింద అవసరమైన సాయం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# అమల్లోకి వచ్చిన కొత్త న్యాయచట్టాలు

### - రాజధాని ఢిల్లీలో తొలి కేసు నమోదు

సిగరెట్లు అమ్మడాన్ని పెట్రోలింగ్ పోలీసులు గుర్తించారు. అతడి తాత్కాలిక దుకాణం ఎన్‌డీఆర్ఎస్ సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కింద ఉంది. దానివల్ల రహదారిపై రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో దానిని వేరేచోటుకు తరలించమని అతడికి పోలీసులు పలుమార్లు చెప్పినా ప్రయోజనం లేకపోయింది. దానివల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వీడియో తీసి, కేసు నమోదు చేసినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆ వీధి వ్యాపారిని బిహార్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఇంతకుముందు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు.

# కొత్తకొండ వీరభద్రుడి 3 నెలల హుండీ లెక్కింపు

## ఆదాయం రూ. 5 లక్షల 38 వేల 234 లు

భీమదేవరపల్లి జూలై 01 (ప్రజామంటలు):



వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ హుండీ ఆదాయం మార్చ్ 22 నుండి జూన్ 30 వరకు ఆలయ హుండీ విప్పగా 7 విదేశీ కరెన్సీ నోట్లతో పాటు ఇండియన్ కరెన్సీ రూ.లు 5,08,445, నాణెములు 29,789 మొత్తము రూ.లు 5,38,234 ఆదాయము వచ్చినట్లు ఆలయ ఈవో పి. కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ సంజీవ రెడ్డి, ఎంపీటీసీ యాటపోలు రాజమణి - శ్రీనివాస్, పూదరి రవీందర్ గౌడ్, పిడిశెట్టి కనకయ్య, కొంగొండ సమ్మయ్య, మాడిశెట్టి కుమారస్వామి, శ్రీ సరస్వతి సేవా సమితి కొత్తకొండ సభ్యులు, గోమాత సేవా సమితి హుస్నాబాద్ సభ్యులు, శ్రీ వేంకటేశ్వర సేవాసమితి హనుమకొండ సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణం లోని 27 వార్డు చింతకుంట ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ, నాలల పైప్ లైన్లను జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పరిశీలించారు. సత్వరమే వార్డులో నెలకొన్న సమస్య ను పరిష్కరిస్తామని చైర్ పర్సన్ అన్నారు.

# సమ్మయ్య సేవలు శ్లాఘనీయం

## ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమం

భీమదేవరపల్లి జూలై 01 (ప్రజామంటలు):



మండలంలోని వంగర షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహంలో "కామాటి" గా సుదీర్ఘకాలంగా పనిచేసిన మునిగంటి సమ్మయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన సమ్మయ్య ఆయన సతీమణి ప్రమీలను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎస్ డబ్ల్యూ ఓ అమృత రావు మాట్లాడుతూ, సమ్మయ్య ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ, నలభై సంవత్సరాలుగా సిన్సియర్ గా వారి సేవలు శ్లాఘనీయం అని కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సమ్మయ్య దంపతులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కండె రమేష్, మాజీ ఉప సర్పంచ్ నల్లగోని రాజు, హుస్నాబాద్ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కండె సుధాకర్, హుస్నాబాద్ పీపుల్స్ డైరీ రిపోర్టర్ కండె చక్రపాణి, మాజీ వార్డ్ మెంబర్ గిన్నారపు కుమారస్వామి, హాస్టల్ వార్డెన్స్ దుర్గయ్య, కృష్ణమూర్తి, రాజారావు, సంపత్, కిషన్ నాయక్, కంచర్ల శీను, సహెూద్యోగులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విద్యుత్తు నిధుల కోసం

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల జులై 1 (ప్రజామంటలు):



డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని వారి కార్యాలయం లో కలిసి జగిత్యాల పట్టణ నూకపల్లి లో డబల్ బెడ్ రూం ఇండ్ల విద్యుత్ శక్తి పనుల కోసం నిదులు మంజూరు కు వినతి పత్రాన్ని అందజేశారు. జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణములో బీద బడుగు బలహీన, మైనారిటీ, ఎస్సి/ఎస్టీ, బిసి,ఓసి వర్గాల పేద ప్రజల కొరకు గానూ నూకపల్లి గ్రామ పరిధిలో 4520 ఇండ్లతో ఒక అర్బన్ హౌసింగ్ కాలనీ నిర్మాణము చేపట్టడము జరిగినది. ఇందులో, ఇంత వరకు 3720 గృహములు పూర్తి చేయబడి లబ్ధి ధారులకు కేటాయించడము జరిగినది. ఇంకనూ 800 ఇండ్ల వరకు గృహములు నిర్మాణము పూర్తి దశలో వున్నవి. ఇంత పెద్ద కాలనీలో ప్రజలకు లబ్దిదారులకు సౌకర్యం కల్పించుట ప్రస్తుతము అత్యధిక ప్రాదాన్యత గల అంశము అని నిధుల మంజూరీ అవసరము అని, ప్రజలు నివాసము వుండుటకు అవసరమగు విధ్యుత్ శక్తి లైన్ లు, విధ్యుత్ పానెల్ బోర్డు ల కోసం జగిత్యాల డబల్ బెడ్ రూమ్ కాలనీ నూకపల్లిలో లబ్దిదారులకు పూర్తి విద్యుత్ సౌకర్యములు కల్పించుటకు గానూ నిధులు మంజూరీ చేయగలరని వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి గారు నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# పట్టణ ప్రజా సమస్యలపై మున్సిపల్ వారి "ప్రజాదర్బార్"

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు):



సంఘ కార్యాలయములో రేపటి నుండి అనగా ప్రతి మంగళవారము ఉదయము 10.30 నుండి మద్యాహ్నం 1.30 వరకు మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి ఆద్వర్యములో పట్టణ ప్రజా సమస్యలపై "ప్రజాదర్బార్" కార్యక్రమము నిర్వహించబడును. కావున పట్టణ ప్రజలు ఇట్టి సదావకాశమును వినియోగించు కొనగలరని ఒక ప్రకటనలో కోరారు.



# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు):

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక టౌన్ హాల్ యందు ఉచిత నేత్ర వైద్య శిబిరము నిర్వహించగా జగిత్యాల మున్సిపల్ చైర్మన్ లయన్ అదువాల జ్యోతి లక్ష్మణ్, లయన్ గుంటుక ప్రకాష్ జిల్లా అదనపు కార్యదర్శి ముఖ్యఅతిథిలుగా పాల్గొని కంటి చూపు మందగించిన వృద్ధులకు ఉచితంగా ఆపరేషన్ నిర్వహించడం చాలా గొప్ప విషయమని అలాగే లైన్స్ క్లబ్ ద్వారా డయాబెటిక్ శిబిరాలు ఆరోగ్య శిబిరాలు నేత్ర శిబిరాలు ఇలా ఏర్పాటు చేయడము చాలా గర్వకారణమని తెలిపారు. ఇట్టి శిబిరంలో 450 మంది రోగులు హాజరుకాగా డాక్టర్ వారిని పరీక్షించగా 220 మంది కంటి శుక్లాలు (మోతె బిందు) ఆపరేషన్ అవసరమున్నదని నిర్ధారించి వారిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న రేకుర్తి హాస్పిటల్ కు మొదటి విడతగా 43 మందిని ఆపరేషన్కు ఉచిత రవాణా సౌకర్యంతో తీసుకు వెళ్లడం జరిగింది. మిగతా వారిని ఐదు (5) దఫాలుగా రేకుర్తి హాస్పిటల్ కు పంపించి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఈ సంవత్సరం వెయ్యి మందికి ఉచిత ఆపరేషన్లు నిర్వహించుటకు లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా మరియు ఐ బాల్స్ సేకరణ ద్వారా కళ్ళు లేని వారికి కళ్ళు అందించుట గురించి క్లబ్ ఆధ్వర్యంలో భారీ ఫ్రీజర్ను అందుబాటులో ఉన్నదని , క్లబ్ అధ్యక్షులు లయన్ తాటిపాముల వినోద్ కుమార్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చార్టర్ ప్రెసిడెంట్ లయన్ శ్రీరామల సుదర్శన్,పాస్ట్ ప్రెసిడెంట్ లైన్ డాక్టర్ తాటిపాముల సురేష్ కుమార్ మరియు ప్రధాన కార్యదర్శి లైన్ వడ్లగట్ట శంకర్, కోశాధికారి లైన్ గుండేటి గంగాధర్, అలాగే లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ దోపటి దేవదాస్, ద్యావనపల్లి అభిలాష్, లయన్ ఆయిల్నేని వెంకటేశ్వరరావు, లయన్ అనుమల్ల విలాస్, లయన్ కట్ల శ్రీనివాస్, లయన్ సామల శ్రీహరి పాల్గొన్నారు.

# శ్రీనివాస విజన్ సెంటర్

**ఉచిత కంటి వైద్య సేవల్ని**

**సద్వినియోగం చేసుకోవాలి**

**సామాజికవేత్త కంటి పరీక్ష**

**నిపుణులు తిప్పారపు శ్రీనివాస్**

చిగురుమామిడి జూలై 01 (ప్రజామంటలు):



శ్రీనివాస విజన్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సామాజికవేత్త తిప్పారపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో శ్రీనివాస విజన్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.... ప్రతి బుధ,ఆదివారంలో ఉచిత వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఇప్పటివరకు 114 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో 31 మందికి కంటిపోరలు ఉన్నట్లు గుర్తించమని వారిని ఉచిత కంటి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఉచిత ప్రత్యేక వాహనంలో పంపిస్తామని తెలిపారు. ఇప్పటివరకు 2100 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయు%శీ%చినట్టు తెలిపారు. ఎలాంటి కంటి సమస్యలు ఉన్న శ్రీనివాస విజన్ సెంటర్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి పరీక్ష నిపుణులు అన్నారం సౌజన్య, కోరుకంటి సారయ్య, మంద సతీష్, సదానందం, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పేదలకు కలిపి

## పేదలు దళితులు సాగు చేస్తున్న పట్టా భూ సర్వే నంబర్లను తెలివిగా కాజేసి

## అవి కలుపుకునేందుకు ఓ అక్రమార్జన రెవె"న్యూ" అధికారి!

వేలేరు జూలై 01 (ప్రజామంటలు):



హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చి కార్యాలయం ముందు కూరపాటి రమేష్ విలేకరులతో మాట్లాడుతూ.... వేలేరు మండలం శాలపల్లి గ్రామంలో మాజీల తో కలిసి భూ సెటిల్ దందాలు నిర్వహిస్తూ భౌతిక దాడులు చేయిస్తూ గ్రామంలో ఉండబడిన కుంటలు, బోడులు, రోడ్డులు, కబ్జాలకు కాదేది అనర్హం అంటూ వాటిని పేదల చేతుల్లో పెట్టి పేదల భూముల సర్వే నంబర్లు చేతుల్లో పట్టుకొని మాజీల ద్వారా పంచాయతీలు సృష్టిస్తూ తప్పుడు తీర్మానాలు రాయిస్తూ 1955లో పద్మశాలిచ్చిన భూదాముున భూములను 1972 లో ఇందిరమ్మ ఇచ్చిన అసైన్డ్ భూములను కాజేస్తూ ముఠాదాళం ఆధ్వర్యంలో 1995 సంవత్సరంలో వెలసిన కొత్త టీ పన్ కొలతల బినామీ పేర్లతో ఉండబడిన రికార్డులని పేదలకు కలిపేస్తూ 1955సం,, కొలతలు తప్పిస్తూ 1972 రికార్డులను మార్పులు చేస్తూ అక్రమాలకు ఒడిగట్టిన చేరువెనుక పట్వారి భూ దందా మాయ జాలమే మాయాజాలమే 1995 అక్రమార్జన ముఠా దళం గా ఏర్పడి,,భూ మాఫియా సామ్రాజ్యాన్ని పెంచి పోషిస్తున్న, పట్వారీ పైన చట్టరీత్య చర్యలు, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా. భూ భాదితులకు సరైన న్యాయం చేయాలని కూర రమేష్ కోరారు.

# గాంధీలో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్

## స్పెషల్ బ్లడ్ డోనేషన్ క్యాంపులు

సికింద్రాబాద్ జూలై 01 (ప్రజామంటలు): నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం గాంధీ ఆసుపత్రిలో డాక్టర్లు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గాంధీ ఆసుపత్రి బ్లడ్ సెంటర్ లో నిర్వహించిన స్పెషల్ బ్లడ్ డోనేషన్ క్యాంపులో 48 మంది వైద్యులు తమ బ్లడ్ ను డోనేట్ చేశారు. అలాగే సిటీలో నిర్వహించిన మరో క్యాంపులో 161 యూనిట్ల బ్లడ్ ను సేకరించినట్లు బ్లడ్ సెంటర్ ఇంచార్జ్, ఆర్ఎంవో డాక్టర్ సత్యరత్న తెలిపారు. ఈసందర్భంగా గాంధీ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, డాక్టర్ భూమేశ్, డా. సుధారాణి లతో పాటు వైద్యులు, సిబ్బంది బ్లడ్ డోనేట్ చేశారు.



# మొరాయించిన శ్రీశైలం దేవస్థానం వెబ్‌సైట్

శ్రీశైలం,జూలై 1(ప్రజా మంటలు):

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానం వెబ్‌సైట్ మొరాయించింది. ఆదివారం సాయంత్రం నుంచి ఆలయ వెబ్‌సైట్ పనిచేయడం లేదు. సాంకేతిక సమస్యలతో ఆన్‌లైన్ టికెట్ల జారీ నిలిచిపోయింది. దీంతో ఆలయ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. మాన్యువల్ దర్శనం టికెట్లను జారీ చేశారు. సాంకేతిక సమస్యలతో ఆర్జిత సేవా టికెట్లు అందుబాటులోకి రాలేదు. దీంతో భక్తులు ఆర్జిత సేవలు, అభిషేకం, కుంకుమార్చన సేవలు నిర్వహించలేకపోతున్నారు.

# పెన్షన్ల పంపిణీలో సాంకేతిక లోపం

## పలుచోట్ల మొరాయించిన సర్వర్లు

అమరావతి,జూలై 1(ప్రజా మంటలు):

రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్లు పంపిణీలో సాంకేతిక లోపం తలెత్తింది. సర్వర్‌లో సాంకేతిక లోపంతో పలుచోట్ల పెన్షన్ల పంపిణీ ఆగిపోయింది. సర్వర్ లోపంపై అధికారులు ఆరా తీస్తున్నారు. టెక్నికల్ విభాగంలో ఇంకా వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు పని చేస్తున్నారు. అయితే ఇదంతా మానవ తప్పిదమా... లేక సాంకేతిక లోపమా అన్న అంశంపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. కావాలని చేశారా అన్న అంశంపై అధికారులు విచారణ నిర్వహిస్తున్నారు. ఇక అధికారులు గంటన్నర సేపు ప్రయాస పడి సర్వర్ లోపాన్ని తొలగించి పెన్షన్లు తిరిగి పంపిణీ చేస్తున్నారు. మరోవైపు ఎన్టీఆర్ జిల్లాలోనూ.. సర్వర్ స్లో అవడంతో పింఛన్ల పంపిణీకి తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. పింఛన్లు పంపిణీ చేసే ఉద్యోగి లాగిన్ అవ్వాలన్నా... పింఛను పొందే వ్యక్తి వేలిముద్ర వేయాలన్నా సర్వర్ పని చేస్తేనే పంపిణీ జరుగుతుంది. ఉదయం 6 గంటల నుంచి ఏడు గంటల వరకూ 200 పైగా పింఛన్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత నుంచి ఇప్పటి వరకూ మూడు లేదా నాలుగు పింఛన్లు మాత్రమే పంపిణీ చేయడం జరిగింది.

# పెన్షన్ల పంపిణీలో చేతివాటం

## సచివాలయ ఉద్యోగి సస్పెన్షన్

పల్నాడు,జూలై 1(ప్రజా మంటలు): ఏపీలో ఊరూవాడా పెన్షన్ల పంపిణీతో ఓవైపు పండగ వాతావరణం నెలకొంటే.. మరోవైపు పెన్షన్ల విషయంలో ఓ సచివాలయ ఉద్యోగి చేసిన నిర్వాకంతో అంతా అవాక్కవ్వాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సోమవారం నుంచి పెన్షన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఉదయం నుంచి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లను పంపిణీ చేసారు. అయితే పల్నాడు జిల్లాలో మాచర్లలో మాత్రం పెన్షన్ల పంపిణీలో సచివాలయ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించారు. మాచర్ల 9వ వార్డు సచివాలయం వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ మూడావత్ వాలు నాయక్ పెన్షన్‌దారుల వద్ద నుంచి కమిషన్ పేరుతో రూ.500 మేరకు వసూలు చేశాడు. విషయం తెలిసిన మున్సిపల్ కమిషన్.. సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకున్నారు. పెన్షన్ల పంపిణీలో కమీషన్ తీసుకున్నందుకు గాను వాలు నాయక్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు మాచర్ల మున్సిపల్ కమిషనర్ ప్రకటించారు.

# షాపింగ్ కాంప్లెక్స్‌లో మంటలు

నెల్లూరు,జూలై 1(ప్రజా మంటలు):

జిల్లాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సోమవారం తెల్లవారుజామున కొత్తహాలు వెనుక ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. శ్రీరామ్ చిట్ ఫండ్ కంపెనీ కార్యాలయంలో మొదటిగా మంటలు వ్యాపించాయి. అనంతరం దిగువ అంతస్థులో బ్యాంక్ ఆఫ్ బరోడాలోకి మంటలు చెలరేగాయి. భారీ అగ్నిప్రమాదంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపుచేసేందుకు యత్నిస్తున్నారు. శ్రీరామ్ చిట్ ఫండ్ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయని ప్రాథమిక అంచనా. అయితే అగ్నిప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పెన్షన్ డబ్బులు దొంగలు ఎత్తుకెళ్లారు

## సచివాలయ కార్యదర్శి దొంగ ఏడుపులు

కడప,జూలై 1(ప్రజా మంటలు):

జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణం ఏడవ సచివాలయం పరిధిలో పెన్షన్ డబ్బులు మాయం అవడం తీవ్ర కలకలాన్ని రేపుతోంది. సోమవారం ఉదయం నుంచి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మొదలవగా.. ప్రొద్దుటూరులో మాత్రం పలువురికి పెన్షన్లు అందని పరిస్థితి. అందుకు సచివాలయ కార్యదర్శి మురళీమోహన్ చెప్పిన కారణం చూస్తే పలు అనుమానాలకు తావిస్తోంది. ఫించన్ డబ్బులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారంటూ సచివాలయ కార్యదర్శి చెబుతున్నారు. పింఛన్ పంపిణీ చేసేందుకు వెళు_ండగా స్పృహ తప్పి కింద పడిపోయానని చెప్పారు. ఈ క్రమంలో తన వద్ద ఉన్న నాలుగు లక్షల రూపాయల పెన్షన్ డబ్బును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని ఆయన చెప్పుకొచ్చారు. అంతేకాకుండా తనను 108 వాహనంలో ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చారని అన్నారు. అయితే పింఛన్ డబ్బులు మాయం కావడంపై పోలీసులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు, మున్సిపల్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి సీసీ టీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# మాజీ ఎంపి నందిగం సోదరుడి అరెస్ట్

## ఇసుక అక్రమంగా తరలిస్తుండగా కేసు

గుంటూరు,జూలై 1(ప్రజా మంటలు):

బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ సోదరుడు ప్రభుదాస్ అరెస్ట్ అయ్యారు. ఇసుక అక్రమంగా తరలిస్తున్న కేసులో సురేష్ సోదరుడు ప్రభుదాసు అరెస్ట్ అయ్యారు. రాత్రి ఉద్దండరాయునిపాలెం నుంచి విజయవాడకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల విచారణలో అవి నందిగం ప్రభుదాస్‌కు చెందిన ఇసుక లారీలుగా గుర్తించడం జరిగింది. నందిగం ప్రభుదాస్‌ను తుళ్లూరు పోలీసులు అరెస్టు చేశారు. రెండు లారీలు, కారును స్వాధీనం చేసుకున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నంత కాలం యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ ఇసుక అక్రమ రవాణాకు పూనుకుంది. ఇప్పుడు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వైసీపీ నేతలు ఇసుక అక్రమ రవాణాను ఆపడం లేదు. కొనసాగిస్తూనే ఉన్నారు. అలా చేస్తూనే ఇవాళ నందిగం సురేష్ సోదరుడు ప్రభుదాస్ అడ్డంగా బుక్ అయ్యారు

# సత్వర న్యాయం..చట్టాల లక్ష్యం కావాలి !

బాధితులకు న్యాయం చేయడంతో పాటు..సత్వర న్యాయం మన చట్టాల లక్ష్యం కావాలి. పాలకులు వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న చట్టాలను కూడా చర్చించాలి. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్న భావన ప్రజల్లో రావాలి. రాజకీయ నాయకులు చట్టాల నుంచి తప్పించుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ఆ మేరకు చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఉదాహరణకు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పుడు పనులకు సంబంధించి విచారణలు వేగవంత కావాలి. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను పూర్తిగా సంస్కరించి భారతదేశానికి అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలి. ఐపిసి, సిఆర్‌పిసిల స్థానంలో కొత్తగా తీసుకుని వచ్చిన చట్టాలను స్వాగతించాల్సిందే. ఓ రకంగా చెప్పాలంటే భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. జీరో ఎఫ్ఐఆర్, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు, ఎస్సెమ్మెస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలోకి వచ్చాయి.. వీటిని తేవడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారు. దీంతో ఇక వలస పాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని తెలిపారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. ఇందుకు అనుగుణంగా ఖచ్చితంగా పనిచేయాల్సి ఉంటుంది. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్రచర్యల ను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించారు. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. రద్దయిన ఐపీఎస్‌లో కొన్ని సెక్షన్లు సంక్లిష్టంగా ఉండేవి. ఏ నేరం ఏ సెక్షన్ కిందకు వస్తుందన్న విషయంలో కాస్త గందరగోళం ఉండేది. వాటిని ప్రస్తుతం సరళతరం చేశారు. భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ)లో 511 సెక్షన్లు ఉంటే భారతీయ న్యాయ సంహితలో ఆ సంఖ్యను 358కి కుదించారు. ఐపీసీలోని 6 నుంచి 52 సెక్షన్ల మధ్య ఉన్న పలు నిర్వచనా లను ఒక సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్లను ఇప్పటికే రద్దు చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు. ఇందుకు సంబంధించి చట్టాలను రూపొందించారు. క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు మరింత పకడ్బందీగా జరగడానికి వీలుగా తీవ్రమైన నేరాల్లో సాక్ష్యాల సేకరణకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని సందర్శించడాన్ని తప్పనిసరి చేశారు. దాదాపు 150 ఏళ్లుగా అమలులో ఉన్నచట్టాలకు పాతరేయడం ఓ మంచి పరిణామంగా చేయాలి. ఇందుకు అనుగుణంగా పోలీసులు, న్యాయస్థానాలను కూడ ఆసన్నద్ధం చేయాలి. ఇప్పటికే అనేక దశలుగా పోలీస్‌లకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా దర్యాప్తు, న్యాయవిచారణ చేసేందుకు కొత్త చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. 14 రోజుల్లోగా దర్యాప్తు చేపట్టి కేసును కొలిక్కి తేవాలన్న ప్రాథమిక లక్ష్యం ఇందులో కనిపిస్తోంది. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి వాంగ్మూలా న్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంటుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీటు, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చని కొత్త చట్టం పేర్కొంటోంది. ఇదే క్రమంలో కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యాయం అందేలా చేయడానికి, న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి.సాక్షుల భద్రతను వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకుని, సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పని సరిగా అమలు చేయాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాల్సి ఉంటుంది. మహిళలు,దివ్యాంగులు,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయసు వారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు తాము నివాసం ఉన్న చోటే పోలీస్‌ల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజ సేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. ఆర్థిక సంబంధ నేరాల్లో నిందితుల ఆస్తులు, నేరం ద్వారా సంక్రమించిన సొమ్ముతో వారు కొన్న స్థిర, చరాస్తులనూ జప్తు చేసే అధికారం పోలీస్‌లకు ఉంటుంది. సాక్షుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియో సాక్షాలన్నింటినీ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన డిజి లాకర్‌లో భద్ర పరుస్తారు. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టం (సీసీటీఎన్ఎస్) ద్వారా ఇప్పటికే దేశ వ్యాప్తంగా అన్నిపోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేసినందున , సాక్షాలను ఆన్‌లైన్ ద్వారా పంపుతారు. డిజి లాకర్‌ను ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం (ఐసీజేఎస్) కు అనుసంధానం చేస్తారు. పోలీస్‌లు, న్యాయవాదులు, న్యాయమూర్తులు అవసరమైనప్పుడు సాక్షాలను పరిశీలించుకోవచ్చు. దీని వల్ల ఆధారాలు మాయం చేయడం సాధ్యం కాదు. పాత చట్టాల కింద నమోదైన కొన్ని కేసులు నెలల తరబడి దర్యాప్తు, కొన్నేళ్ల పాటు విచారణ జరిగే అవకాశం ఉంది. దీంతో దర్యాప్తు అధికారులు పాత, కొత్త చట్టాలపై సమగ్ర అవగాహనతో ఉండాలి. రెండు రకాల కేసులు కలిపి దర్యాప్తు, న్యాయ విచారణ జరిపేటప్పుడు, సంక్లిష్టత ఎదురయ్యే అవకాశం రాకుండా చూడాలి. చట్టాలను తెచ్చిన బిజెపి ప్రభుత్వం ఇవి సమగ్రంగా, పారదర్శకంగా అమలు చేసేలా కార్యాచరణ చేయాలి. క్షేత్రస్థాయిలో పోలీసులక శిఓణ ఇవ్వాలి. అందుకు తగ్గట్లుగా కోర్టులను సిద్ధం చేయాలి. ఆధునిక సాంకేతకి పరిజ్ఞానం అందచేయాలి. అన్ఇనంటిని మించి పటిష్టం చట్టాలను పక్కాగా అమలు చేసి, ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పగలగాలి. ఇందుకు పార్లమెంట్ కూడా జవాబుదారీ కావాలి.

## కవిత్వం

### పాలిట్రిక్స్

ఫలించని వ్యూహాలు
ఫామౌజ్ మంతనాలు,
కలసిరాని బుజ్జగింపులు
గులాబిలో గుబులు!

పైపై మెరుగులకు
పడేదెవరు మాష్టారు,
చివరకు మిగిలేది
సారు కారు ఐదుగురు?

..న్యాలకంటి నారాయణ
9346200066

### దేశానికి కష్టం వచ్చింది..

తలమానికమంటి పదవికి
మాణిక్యమంటి మనిషిని ఎక్కించేరు
ఆర్థిక మాంద్యం మత్తుకి భారతావని
పట్టపగలే చీకట్లోకి జారుతోంటే
మాంద్యానికి మందేసి బాగుచేసి
సంస్కరణల చలువ పందిళ్ళేసి
భవిష్యత్తు బాటలు దిద్ది..
దేశపటంపై వెలుగులు నింపేడు
తెలంగాణా బిడ్డ పల్లె నుండి
ఢిల్లీ దాకా ప్రతిభతో నడిచొచ్చేడు
నిజాము నెదిరించేడు
బ్రిటిష్ పాలనలో భారతావని కష్టం
చూసేడు
విద్యాధికుడై విలువలు నేర్చేడు
గొల్ల రామవ్వ కథతో మనసు విప్పేడు
కలం కలల్ని నిజం చేస్తుందని నమ్మేడు
సాహిత్యం రాజకీయం రెండు కళ్ళను
జనజాగృతి కోసమే నియోగించేడు
అవినీతి బంధుప్రీతికి
ఆమడదూరమనడంతో
రెండేళ్లకే ముఖ్యమంత్రి పోయింది
మెజారిటీ లేని ప్రధానమంత్రిత్వాన్ని
ఐదేళ్ల ఏరు దాటించేడు
ఎన్నో పదవులు..
వచ్చి వరించాయే తప్ప
ఆత్రపడలేడతడు
నీతి కోసం ధర్మం కోసం
విలువల కోసం
శత్రుత్వాల్ని నిరసనల్ని భరించి
గెలవడం
మౌనాన్ని గెలుపు భాషగా మలవడం
అతడి 'లోపలిమనిషి' కి
అలవాటైన కథే!

- భీమవరపు పురుషోత్తమ్
రాజమండ్రి,
9949800253

# అమ్మ మాట

అప్పుడే ఉదయిస్తున్న భానుడి నునులేత కిరణాలు సోకడంతో పొదరింట్లో బద్ధకంగా కదిలాడు' గున్నా'. గున్నా పుట్టి మూడు నెలలయింది.మెల్లిగా పాక్కుంటూ బయటికి వచ్చాడు. పక్కనే ఉన్న మడుగు దగ్గరకు
వెళ్లి తొండంతో నీళ్ళు పీల్చుకుని మొహం కడుక్కున్నాడు. పొదరింటికి వచ్చి పళ్ళు తిన్నాడు. ఆహారం కోసం వెళ్ళిన
అమ్మ తిరిగిరావడానికి చాలా సమయం పడుతుంది. బయట తిరగకు అని చెప్పింది. ఏం చేయాలా అని ఆలోచిస్తోండగా "అన్నా! ఆడుకుందామా"అంటూ వచ్చాడు' బన్నీ'. వాడు పక్క పొదరింట్లో ఉండే కుందేలు
పిల్లాడు.వాడి పిలుపుతో చటుక్కున లేచి నిలబడ్డాడు గున్నా. బయటికొచ్చి" ఏమాడుకుందాం? "అని అడిగాడు.
" పరుగుపందెం ఆడుదాం"అన్నాడు బన్నీ.
"వద్దు నువ్వే గెలుస్తావ్" అన్నాడు గున్నా.
"పోనీ తాడాట ఆడుదామా?"
"నా శరీరాన్ని చూసే ఆ మాట అంటున్నావా?"
" దాగుడుమూతలు ఆడుదాం" అన్నాడు బన్నీ.
సరేనంటూ మొదలుపెట్టారు.
ముందు బన్నీ వంతు వచ్చింది.దూరంగా వెళ్లి కళ్ళు మూసుకుని ఒకటి రెండ్లు లెక్కబెట్టాడు. గున్నా వెళ్లి ఒక చెట్టు చాటున దాక్కున్నాడు. అంకెలు అయిపోయాక బన్నీ వచ్చాడు. అల్లంత దూరాన ఉండగానే గున్నా ఎక్కడున్నాడో తెలిసిపోయింది. గున్నా దాక్కున్న చెట్టు వాడి శరీరాన్ని దాచలేకపోయింది. ఇలా ఎన్నిసార్లు దాక్కున్నా గున్నా తేలిగ్గా దొరికిపోతున్నాడు. దాంతో తనకి విసుగొచ్చింది.
ఆటలొద్దులే కాసేపు విశ్రాంతిగా కూచుందాం అన్నాడు గున్నా. సరేనంటూ చెట్లకింద పచ్చికలో కూర్చున్నారు.అయితే అది కాసేపే. బన్నీ కుదురుగా ఉండలేకపోయాడు. అటూ ఇటూ ఎగురుతూనే ఉన్నాడు. ఎదురుగా ఉన్న మడుగు ఆకర్షించింది.
"అన్నా!జలకాలాట ఆడుదామా?" అన్నాడు.
"అమ్మో!అమ్మ తిడుతుంది. వద్దని చెప్పింది. రోజూ స్నానం కూడా ఒడ్డున నిలబడే చేస్తా" అన్నాడు గున్నా.
"అమ్మలు అలాగే అంటారు. వెళ్లాం రా "అంటూ తొండం పట్టుకు లాగాడు బన్నీ. గున్నాకు కూడా మనసులో ఇష్టమే.
కాసేపు బయటే నిలబడి నీళ్ల చల్లుకున్నారు.
తర్వాత లోనికి దిగారు. కాసేపు ఆనందంగానే గడిచింది.తర్వాత గున్నాకు తాను లోపలికి దిగబడిపోతున్నట్లనిపించింది. బన్నీ నేను మునిగిపోతున్నా అంటూ అరిచాడు గున్నా. ఏం కాదులే మెల్లిగా పైకి రా అన్నాడు బన్నీ.
అయితే ఎంత ప్రయత్నించినా బయటికి అడుగు పెట్టలేకపోయాడు గున్నా.
ఇంతలో వారి అరుపులు విని అక్కడికి వచ్చాడు ఎలుగుబంటి బాబాయి. ఒక పెద్ద కర్ర తెచ్చి గున్నా తొండానికి అందించాడు. కర్రను పట్టుకొని బయటికి రావాలని ఎంతో ప్రయత్నించాడు గున్నా. బన్నీ, బాబాయి ఎంత సాయం చేసినా లాభం లేకుండా పోయింది. ఇంతలో ఆహారం కోసం బయటకు వెళ్లిన గున్నాతల్లి తో పాటు ఏనుగుల గుంపు తిరిగివచ్చింది.అంతా కలిసి గున్నాని పైకి లాగారు. ఏడుస్తున్న గున్నాని తల్లి ఓదార్చింది.
"నీటిలో దిగవద్దని చెప్పాను కదా" అంది తల్లి.
"నన్ను క్షమించమ్మా !ఇంకెప్పుడూ నీమాట జవదాటను"అన్నాడు గున్నా తన చిన్ని తొండంతో తల్లిని చుట్టేస్తూ.

- పల్లా వెంకట రామారావు,
ప్రొద్దుటూరు,
9949043019,




**కథల రచయితలకు ఆహ్వానం**

గత రెండున్నర సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ బ్రౌజింగ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com



# సార్వత్రిక విశ్వ విద్యాలయ పితామహుడు గడ్డం రాంరెడ్డి

## జూలై 2... విద్యా రంగ సంస్కర్త రాంరెడ్డి వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

మారుమూల పల్లెలో జన్మించి, అంచెలంచలుగా పైకి ఎదుగుతూ, ఉన్నత చదువులు చదివి, విదేశాలలో విద్యనభ్యసించి, విద్యారంగంలో వినూత్న, విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టిన మేధావి ప్రొఫెసర్ గడ్డం రాంరెడ్డి. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా, వైస్ ఛాన్సలర్ గా, బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ప్రథమ వైస్ ఛాన్సలర్ గా, ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, భారత సమాజ విజ్ఞాన పరిశోధనా మండలి దక్షిణ ప్రాంతీయ కేంద్ర వ్యవస్థాపక డైరెక్టర్ గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ గా తన మేధో సంపత్తిని ధారబోసిన మహనీయుడు ఆయన. దూరవిద్య ప్రముఖులు, సమాజ శాస్త్ర విజ్ఞానంలో మేటి వ్యక్తి, సార్వత్రిక విశ్వవిద్యాలయ పితామహుడు" (%ఖీష్ట్రవతీ శీట రాజూవఅ ఖఅఱఙవతీంఱ్‌అవం%) గా గుర్తింపు పొంది,
జి.రాంరెడ్డిగా సుపరిచితులైన గడ్డం రాంరెడ్డి (డిసెంబరు 4, 1929 – జూలై 2, 1995) 1929 డిసెంబరు 4న కరీంనగర్ జిల్లా మైలారం గ్రామంలో జన్మించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో రాజ నీతి శాస్త్రంలో ఎమ్.ఎ. పట్టా పొంది పి.హెచ్.డి. స్వీకరించారు. 1977 వరకు అదే యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేశారు. 1977 నుండి 1982 మధ్య కాలంలో వైస్ ఛాన్సలర్ గా పనిచేశారు. హైదరాబాదు లోని భారత సమాజ విజ్ఞాన పరిశోధనా మండలి (%ూశీషఱశ్రీ ూషఱవఅషవం =వంఖ్తీషష్ట్ర జశీబఅషఱశ్రీ%), దక్షిణ ప్రాంతీయ కేంద్రానికి వ్యవస్థాపక డైరెక్టర్ గా సమాజ శాస్త్రంలో పలు ప్రయోగాలు చేసి సఫలీకృ తులైనారు. 1980 దశాబ్దంలో దూరవిద్య వైపు దృష్టి మళ్ళించి, ప్రపంచ ప్రసిద్ధిచెందిన బ్రిటిష్ ఓపెన్ యూనివర్సిటీ గురించి నిశితంగా పరిశీలించి, దూర విద్యపై విశేషాధ్యయనం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరిక మేరకు సార్వత్రిక విశ్వ విద్యాలయం మన రాష్ట్రంలో ప్రారంభించే విషయంలో ఒక నివేదిక సమర్పించారు. వెంటనే ప్రభుత్వం ఆమోదించి 1982 లో దేశంలో మొట్ట మొదటగా ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ఏర్పడింది. దీనికే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంగా నామకరణం చేశారు. దీనికి మొదటి వైస్ ఛాన్సలర్ గా రాంరెడ్డి నియమితులైనారు. అయన చేస్తున్న కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం 1985లో ప్రారంభించిన ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా ఆయనను నియమించింది. అక్కడ రాంరెడ్డి తన. మేథో మధనంతో చేసిన కృషి అంతర్జాతీయ గుర్తింపు పొందింది. తరువాత 1991లో భారత ప్రభుత్వం రాంరెడ్డిని కొత్త ఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ గా నియమించింది. ప్రపంచంలోని ప్రముఖ సార్వత్రిక విశ్వ విద్యాలయాలను పరిశీలించి సార్వత్రిక వ్యవస్థకు ఒక చక్కని నమూనా తయారు చేసి తొలిసారిగా ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సులో ప్రకటించారు. ఆ నమూనా పలు దేశాలలో సార్వత్రిక విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేసుకోడానికి తోడ్పడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ మొదటి సార్వత్రిక విశ్వ విద్యాలయానికి రాంరెడ్డి సలహాదారుగా నియమించు కోవడం విశేషం.
ఆంధ్ర ప్రదేశ్ లోను, భారతదేశం లోను రాంరెడ్డి కి కొన్ని విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ పట్టాలు ప్రదానం చేశాయి. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోని దూరవిద్యా విభాగానికి ఆయన పేరు పెట్టారు. రారెడ్డికి 1994లో ప్రతిష్ఠాత్మకమైన శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం ప్రదానం చేశారు.
ఒక వ్యక్తి ఉన్నత విద్యను అభ్యసించడం సాధారణం. కానీ దేశంలోని ఎంతో మందికి ఆ విద్యను అభ్యసించే అవకాశం కల్పించడం అసాధారణం. దేశ ఆర్థిక సామాజిక సమగ్రాభివృద్ధికి విద్య ఒక్కటే మార్గమని నిర్దేశిస్తూ మారుమూల గ్రామాల ప్రజలు సైతం దూర విద్య ద్వా రా విద్యను పొందవచ్చని నిరూపించారు. విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలను తీసుక వచ్చిన రాంరెడ్డి నిరంతర స్ఫూర్తిదాతగా నిలిచారు. స్నేహ పూర్వక పరిపాలన



అధ్యక్షునిగా
ఉప కులపతులకు ఆదర్శప్రాయులైనారు.
ఉన్నత విద్యలో, ప్రధానంగా
దూరవిద్యకు ఊతమిచ్చి, నేడు సర్వత్రా దూర విద్య అందుబాటు లోకి రావడానికి కారణభూతులైన దూర విద్య పితామహులు రాంరెడ్డి లండన్ లో జూలై 2, 1995లో మరణించారు.

# ఈ ఆయా రాం, గయా రాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ

## బీఆర్ఎస్ జిల్లా పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో బి.ఆఎ.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





జగిత్యాల జులై 01 (ప్రజామంటలు):
జగిత్యాలతో బీఆర్ఎస్ జిల్లా పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోంది. ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హయాంలోని కాంగ్రెస్ పార్టీ. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పని చేసింది.అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్‌తో కొట్లాడి కేసీఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నాం.2015 లో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారు. తెలంగాణను నడిపియ్యలేకపోతున్నారని చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్‌ను పడగొట్టే ప్రయత్నం చేశారు.ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారు.రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదు. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరినప్పుడు ఇదే రేవంత్ రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడు.

**రేవంత్ రెడ్డి ఇప్పుడు చెప్పాలె?**
**ఎవరిని రాళ్లతో కొట్టాలె? ఎవరు పిచ్చి కుక్క?**
**ఇప్పుడు రేవంత్ రెడ్డిని కొట్టాలా?**
**ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్‌ను కొట్టాలా?**

రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేపియ్, వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మునోడివి, ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే కాదు రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలె. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమేటిక్‌గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్‌లోనే చెప్పిండు. పాంచ్ న్యాయ్ పేరుతో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండు కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేస్తుందేమెమిటీ ప్రజలు గుర్తించాలె. వాళ్ల పార్టీ నాయకుడు జీవన్ రెడ్డి కూడా ఇదే అంశంపై సొంత పార్టీ పై విమర్శలు చేశాడు. బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడాల్సిన, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. మూడోసారి మూడో వంతు సీట్లలో గెలిచింది.14 సీట్లలో కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో ఏం జరిగిందో మీకు తెలుసు ? మోడీ కావాలా? వద్దా? అన్నట్లుగా ప్రచారం చేశారు. దీంతో ఐతే ఎన్డీయే, ఇండియా కూటమిలో లేని పార్టీలకు ఇబ్బంది జరిగింది.ఒక్క బీఆర్ఎస్‌కు మాత్రమే కాదు. ఏ కూటమిలో లేని సీపీఎం, వైఎస్ఆర్ సీపీ, బీజేడీ, అన్నాడీఎంకే, బీఎస్పీ, అకాలీదల్‌లకు కూడా ఎదురుదెబ్బ తగిలింది.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇప్పుడిప్పుడే ఒక్కో అంశం అర్థమవుతోంది.రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చిన బీఆర్ఎస్‌ను బద్నాం చేశాడు.ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నాడు.కానీ ఇప్పుడు అసలు విషయం తెలుస్తోంది. ఓయూ విద్యార్థులు నిరసన మొదలుపెట్టారు. మోతీలాల్ అనే విద్యార్థి దీక్ష చేస్తుంటే పరామర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్సీని తరిమి కొట్టారు. ఈ ఆరు నెలల్లో ఏం అభివృద్ధి జరిగింది. అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ గెలుస్తుంది.

తెలంగాణ తెచ్చింది, తెలంగాణను అభివృద్ధి చేసిన కేసీఆర్. ఇది చరిత్ర. ఈ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదు.
ప్రజలకు ఎన్నో ఆశలు పెట్టే విధంగా హామీలు ఇవ్వటం కారణంగా మాత్రమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. డిసెంబర్ 9 రుణమాఫీ అన్నారు.. ఏడు నెలలు అయ్యింది.. టైమ్‌పాస్ చేస్తున్నారు. వృద్ధులకు 4 వేలు, రైతులకు రైతు భరోసా రూ. 15,000, మహిళలకు రూ. 2,500 అంటూ నోటికొచ్చినట్లు హామీలు ఇచ్చారు. ఒకటి కాదు రెండు కాదు 420 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి గద్దెనెక్కిండు. వాటికి సంబంధించి ప్రజలు నిలదీస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లోనే ముసలం పుడుతుందని రేవంత్ భయపడ్డాడు. అందుకే ఎమ్మెల్యేలను గొర్రెలు, బర్రెల మాదిరిగా డబ్బులు పడేసి కొని తన దొడ్లో కట్టేసుకుంటున్నాడు. ఇచ్చిన హామీలను డైవర్ట్ చేసేందుకు ఎమ్మెల్యేలను ఎత్తుకుపోతుండు. ఒక్కో ఎమ్మెల్యేను చేర్చుకుంటూ బీఆర్ఎస్ ఖతం అయిపోయిందంటూ పుకార్లు పట్టిస్తున్నాడు. ఆయన మీడియాలో ఏదేదో కథనాలు రాయించుకుంటున్నాడు. కానీ బీఆర్ఎస్ మళ్లీ గెలవటం ఖాయం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడతారు.జగిత్యాల కార్యకర్తలను చూస్తే సంతోషంగా ఉంది. జగిత్యాలకు పట్టిన శని పోయిందన్నట్లుగా ధైర్యంగా కనిపిస్తున్నారు. కష్టాలు వచ్చినప్పుడే నాయకుల విలువ తెలుస్తుంది. జగిత్యాలలో కార్యకర్తలందరికీ శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నా అన్నారు.



## గాంధీలో టెన్షన్...టెన్షన్..

**8వ రోజుకు చేరిన మోతీలాల్ ఆమరణ నిరాహార దీక్ష**
**గాంధీకి భారీగా తరలివచ్చిన ఓయూ స్టూడెంట్స్**
**పోలీస్ దిగ్బంధనంలో గాంధీ ఆసుపత్రి**
**ఓయూ స్టూడెంట్ నేతలతో పాటు ఎమ్మెల్యే పల్లా అరెస్ట్**

సికింద్రాబాద్ జూలై 01 (ప్రజామంటలు):
గ్రూప్స్, నిరుద్యోగుల డిమాండ్ల సాధనకు ఓయూ నిరుద్యోగ జేఏసీ నేత మోతీలాల్ నాయక్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష సోమవారం నాటికి 8 వరోజుకు చేరింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం నుంచి స్టూడెంట్స్, పలువురు నాయకులు పెద్దసంఖ్యలో గాంధీ ఆసుపత్రికి వస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు భారీ సంఖ్యలో ఆసుపత్రి ఆవరణలో మోహరించారు. దాంతో గాంధీ పరిసరాలు పోలీసులు, నిరుద్యోగ యువకులతో రద్దీగా మారింది. దాంతో నిత్యం గాంధీకి వచ్చే సందర్శకులు అయోమయానికి గురయ్యారు. ఈస్ట్ జోన్ డీసీపీ గిరిధర్ ఆధ్వర్యంలో వందలాది మంది పోలీసులు గాంధీకి చేరుకొని నిరుద్యోగ యువకులను, బీఆర్ఎస్ నాయకులను అడ్డుకొని, అరెస్ట్ చేసి, బొల్లారం పోలీస్ ఠాణాకు వ్యాన్ లల్లో బలవంతంగా తరలించారు. మోతీలాల్ నాయక్ ను గాంధీ నుంచి వేరే అసుపత్రికి తరలిస్తారని భావించిన కొందరు స్టూడెంట్స్ గాంధీకి తరలివచ్చారు. మీడియాను సైతం గాంధీ లోనికి అనుమతించని పోలీసులు తిప్పి పంపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీసీ జనసభ రాష్ట్ర అద్యక్షుడు, నిరుద్యోగ సమాఖ్య గౌరవ అద్యక్షులు డి.రాజారాం యాదవ్, నిరుద్యోగ స్టూడెంట్ లు మోతీలాల్ నాయక్ ను పరామర్శించడానికి కారు దిగి గాంధీకి వస్తుండగా, వీరిని పోలీసులు అడ్డుకొని వెనక్కి తిప్పిపంపారు. బలవంతంగా వీరిని పోలీస్ వ్యాన్ లల్లో ఎక్కించి, బొల్లారం ఠాణాకు తరలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, నిరుద్యోగ సమాఖ్య నేత రాజారాం యాదవ్ లు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. తాము శాంతియుతంగా మోతీలాల్ ను చూడడానికి వస్తే పోలీసులు దౌర్జన్యంగా తమను అడ్డుకొని, ఈడ్చుకొంటూ వ్యాన్ లో ఎక్కించడం దారుణమని ఆగ్రహించారు. ఈసందర్భంగా రాజారాం యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపెట్టిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడేమో , తమ డిమాండ్ల కోసం ఓయూ జేఏసీ నేత 8 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తే కనీసం చీమ కుట్టినట్లుగా కూడ స్పందించకపోవడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ నేతల పరిస్థితి ఏరు దాటాకా తెప్ప తగలేసినట్లుగా ఉందని అన్నారు. నిరుద్యోగుల అండగా బీసీ సమాఖ్య పోరాడుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, నిరుద్యోగ స్టూడెంట్ల డిమాండ్లను పరిష్కరించి, ఇందుకు సంబందించిన జీవోలను విడుదల చేయాలని రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. మోతీలాల్ నాయక్ కు ఏదేని హానీ జరిగితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఎన్నికల ముందు హామీలు గుప్పించిన కోదండరెడ్డి, బల్మూరి వెంకట్, ఆకూనూరి మురళి, రేవంత్ రెడ్డి లు ఇప్పుడు స్పందించాలని, అశోక్ నగర్ లో తిరిగిన రాహుల్ గాంధీ ఎక్కడ అని ప్రశ్నించారు.



తగ్గేదే లేదు....
గాంధీ ఆసుపత్రిలో రెండో ఫ్లోర్ లోని ఐఎంసీ లో ఆమరణ దీక్ష చేస్తున్న మోతీలాల్ నాయక్ ను ప్రజామంటలు ప్రతినిధి కలసి, మాట్లాడారు. తాను ఎట్టిపరిస్థితుల్లోనూ తన ఆమరణ దీక్ష విరమించేంది లేదని చెప్పారు. తన ఒక్కడి కోసం దీక్షచేయడం లేదని, లక్షలాది మంది నిరుద్యోగ స్టూడెంట్ల కోసం చేస్తున్నానని, ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని, అప్పుడే తాను దీక్ష విరమిస్తానని ఖరాఖండిగా చెప్పారు. పత్రికల్లో వార్తలు చూసి గాంధీకి వచ్చిన మోతీలాల్ నాయక్ సోదరుడు ఈసందర్భంగా తమ్ముడిని కలుసుకొని, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆహారం తీసుకోకపోవడంతో నాయక్ ఆరోగ్యం క్షీణిస్తుందని డాక్టర్లు చెప్పినట్లు సమాచారం.



శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వచం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమటీ సభ్యులు పాల్గొన్నారు.



## విశ్వవిద్యాలయాల వైస్ చైర్మన్ పోస్టులలో బీసీలకు 50 శాతం కేటాయించాలి

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు):
జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే 12 విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ పోస్టులలో బీసీలకు 50 శాతం కేటాయించాలని, ముఖ్యంగా ఓయూ, జేఎన్టీయూ, పాలమూరు, శాతవాహన విశ్వవిద్యాలయాలకు బీసీలను వైస్ ఛాన్సలర్లుగా నియమించాలని అలాగే ఉన్నత విద్యాశాఖ కౌన్సిల్ చైర్మన్ గా కూడా బీసీ అభ్యర్థిని నియమించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో 2400 ప్రొఫెసర్ పోస్టులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటిని తక్షణమే భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని, అలాగే రీసెర్చ్ పోస్టులు కూడా భర్తీ చేయాలని, ఈ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ డైరెక్ట్ పోస్టులలో బీసీలకు 50 శాతం కోటా ఇవ్వాలని, ప్రతి బిసి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం బీసీలు ఎంతో కృషి చేశారని అసెంబ్లీ లోక్‌సభ సీట్లలో కేటాయింపులలో బీసీలకు అన్యాయం జరిగిందని, కనీసం ఈ పదవుల్లోనైనా న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నదని, ఇంతవరకు బీసీల కోసం ప్రత్యేకంగా ఒక్క చిన్న పథకాన్ని కూడా చేపట్టకపోవడం దారుణం అన్నారు. ఈ ఏడాది 100 బీసీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని, 50 ఇంజనీరింగ్ కళాశాలలు, 2 విశ్వవిద్యాలయాలు నెలకొల్పాలని, బీసీ కులాల జనాభా లెక్కల వెంటనే ప్రారంభించాలని, పంచాయతీరాజ్ రిజర్వేషన్ జనాభా ప్రకారం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, సంయుక్త రాష్ట ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపురం రాంచందర్, బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, బి.సి యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విదేశాలకు వెళ్లేవారు నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు : ఎస్సై ఏ. అనిల్

ఇబ్రహీంపట్నం జూలై 01 (ప్రజామంటలు):
వేములకుర్తి గ్రామానికి చెందిన మొగిలి దేవదాస్ (తండ్రి: నారాయణ) అతని స్నేహితుడైన కల్లెడ శ్రీకాంత్ తండ్రి: నారాయణ మరియు అడప రాజేష్ గ్రామం: చర్ల కొండాపూర్ అనువారు కరీంనగర్ పట్టణానికి చెందిన గల్ఫ్ ఏజెంట్ ఇండో అరబ్ కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన 1) మహమ్మద్ అలీ తండ్రి: మహమ్మద్ బస్మాన్ గ్రామం: కరీంనగర్, 2)విలాసాగర్ తిరుపతి మరియు 3) రహీం అను వీరి ముగ్గురి వద్ద విరంతా కలిసి యూరప్ దేశం (లిథువేనియా) పంపిస్తానని అక్కడ జీతాలు ఎక్కువ వస్తాయని మాయ మాటలు చెప్పగా మా యొక్క జీవితాలు బాగుపడతాయని ఆశతో వీరి ముగ్గురిని నమ్మి ఈ ఎజెంట్ల దగ్గర సుమారు 10,25,000/- పది లక్షల వేల రూపాయలు తీసుకొని యూరప్ పంపకుండా కాలం వెల్లతీయగా ఈ ముగ్గురు కలిసి వెళ్లి అడిగితే నకిలీ వీసాలు ఇచ్చి మమ్మల్ని యూరప్ పంపడానికి ప్రయత్నం చేయగా ఎర్ పోర్ట్ లో ఇవి నకిలీ వీసాలు అని తిప్పి పంపినారు. మేము మోసపోయామని తిరిగి వెళ్లి మా డబ్బులు మాకు ఇవ్వమని అడిగితే ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నారు అని మొగిలి దేవదాస్ (తండ్రి: నారాయణ) అను నాతడు దరఖాస్తు ఇవ్వగా ఇబ్రహీంపట్నం ఎస్సై ఏ అనిల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినారు, అంతేకాకుండా నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని ప్రజలకు తెలియజేశారు.



## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి./

ఇబ్రహీంపట్నం జూలై 01 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో,రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. 5 ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24ఇ7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉమామహేశ్వర రావు, మెట్ పల్లి సీ.ఐ నిరంజన్ రెడ్డి, ఎస్.ఐ. అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.



## నాదెండ్ల తండ్రి, తనయులకు శుభాకాంక్షలు



సికింద్రాబాద్ జూలై 01 (ప్రజామంటలు):
మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు 90వ జన్మదినం పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర యువ నాయకులు మర్రి పురూరవరెడ్డి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం జూబ్లీ హిల్స్ లోని నాదెండ్ల భాస్కర్ రెడ్డి ఇంటికి వెళ్ళిన పురూరవరెడ్డి ఈసందర్భంగా అక్కడే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. తమ తాత, దివంగత మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ మర్రి చెన్నారెడ్డి, నాదెండ్ల భాస్కర్ రావు మంచి స్నేహితులు అని మర్రి పురూరవరెడ్డి ఈసందర్భంగా గుర్తు చేశారు.

## యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షున్ని సన్మానించిన సజ్జద్

జమ్మికుంట జులై 01 (ప్రజామంటలు): ఇటీవల నూతనంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ సజ్జద్ ను నియమించినందుకు గాను సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాసును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నిస్వార్ధంగా పార్టీ కోసం గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న నన్ను గుర్తించి నాకు యువజన కాంగ్రెస్ బాధ్యతలు అప్పజెప్పినందుకు కాను ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తన వెంట తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఉన్నారు.




## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు): జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూలై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.




## ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేసిన ఎన్ డి ఏ నేతలు

గుంతకల్ జులై 01 (ప్రజామంటలు): పట్టణంలోని 17వ వార్డు నందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలతో ఎన్డీఏ కూటమిలో భాగంగా తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మరియు బిజెపి నాయకులు పాల్గొని ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి వయోవృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జ్ టిడిపి ఇన్చార్జ్ ప్రతాప్ రెడ్డి, మునయ్య బిజెపి ఇన్చార్జ్ వన గొంది విజయలక్ష్మి, వనగుంది కిరణ్, సచివాలయం సిబ్బంది షాజీ భాను, శ్రీనివాసులు మరియు టిడిపి నాయకులు కదిరప్ప, బిజెపి నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి డా. శ్రీనివాస్ ను సన్మానించిన అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు): జగిత్యాల ప్రభుత్వ మోతె అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ కు పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సన్మానించిన అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.... డాక్టర్ల పై అపోహలు వద్దని ప్రజల అరోగ్యమే కోరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడికల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి నందిని, నర్సింగ్ ఆఫీసర్ ఎ. సుజన్ కుమార్, బి. రాధ, సీఈఓ. మధుకర్, ఎల్.టి. సురేష్ నాయక్, దివ్య, మహేష్, ఎ.ఎన్.యం. పద్మ, ఉజ్వల, సిరీస్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## విశ్వ హిందూ పరిషత్ జగిత్యాల నగర కార్యదర్శిగా ఎదురుగట్ల పరంధాం, సహ కార్యదర్శిగా నీలగిరి వికాస్ రావు

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు విశ్వహిందూ పరిషత్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహ కార్యదర్శి ఘనపురం రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాలలో నగర బాధ్యతలను, జగిత్యాల నగర కార్యదర్శిగా ఎదురుగట్ల పరంధాం, సహ కార్యదర్శిగా నీలగిరి వికాస్ రావు ను నియమించారు. సేవా ప్రముఖ్ గా ఎలుగందుల రాజేంద్రప్రసాద్, మందిరా అర్చక పురోహిత విభాగం ప్రముఖ్ గా రాచర్ల హరికృష్ణ వర్మ, ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ అనుపురం శ్రీధర్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ ,విభాగ్ ప్రముఖ్ అల్లె మధు, జిల్లా కార్యదర్శి గజం రాజు, సహ కార్యదర్శి గాజోజు సంతోష్, కోశాధికారి మామిడాల రాములు, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు షాక్ తో పాడి గేదె మృతి

ఎల్కతుర్తి జులై 01 (ప్రజామంటలు): ఎర్రబెల్లి రవీందర్ రావు కు చెందిన 90 వేల విలువ గల పాడి గేదె సోమవారం ఉదయం విద్యుత్ ఘాతానికి గురి అయి మృతి చెందింది. వివరాల్లోకి వెళితే ఎల్కతుర్తి మండలం వల్భాపుర్ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రవీందర్ రావు పొలం పక్కనే విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ కు ఏర్పాటు చేసిన ఎర్త్ ఫెయిల్ అయింది. దీన్ని ఏర్పాటు చేయడం లో ట్రాన్స్ కో సిబ్బంది నిర్లక్ష్యం వహించారు. సిబ్బందికి ట్రాన్స్ ఫార్మర్ వద్ద షాక్ వస్తున్న విషయం తెలిసినా నిర్లక్ష్యం చేయడంతో నిన్న శ్రీనివాసరావు అనే రైతు కు షాక్ వచ్చింది. ఈ విషయం ట్రాన్స్ కో సిబ్బంది కి తెలిపిన ఏర్పాటు చేయడం లో నిర్లక్ష్యం చేయడంతో ఈ రోజు పాలిచ్చే పాడి గేదె ప్రమాదవశాత్తు షాక్ తగిలి మృతి చెందింది. విషయం ట్రాన్స్ కో అధికారులకు రైతులు తెలిపారు.



## ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరించాలి

### ప్రజావాణి ఫిర్యాదులు: 44 - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు రాంబాబు, రఘువరన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 44 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, రఘువరన్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, మధు సుధన్, ఆనంద్ కుమార్, ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 3న అత్యవసర మహాజన సభ సమావేశం

### రైతు భరోసాపై రైతులు సలహాలు సూచనలు ఇవ్వాలి

### సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి

చిగురుమామిడి జూలై 01 (ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వం,జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు ఈనెల 3న బుధవారం అత్యవసర మహాజన సభ సమావేశం చిగురుమామిడిలో నిర్వహిస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ.... మధ్యాహ్నం మూడు గంటలకు చిగురుమామిడి రైతు వేదికలో మహజన సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభలో ఎజెండా అంశంగా రైతు భరోసా (రైతు బంధు) పై రైతుల నుండి సలహాలు, సూచనలను స్వీకరించి, సంబంధిత అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. సంఘం సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రమణారెడ్డి కోరారు.



## జమ్మికుంట పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

### పాల్గొన్న చైర్మన్ సంపత్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు

జమ్మికుంట జూలై 01 (ప్రజామంటలు): జమ్మికుంట పిఏసిఎస్ ఆధ్వర్యంలో ముఖ్య సర్వసభ్య సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పిఎస్ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో ఆబాది జమ్మికుంట లో గల రైతు వేదికలో ఏర్పాటు చేయడం జరిగింది. రైతు బందు రైతు భరోసా ముఖ్య ఉద్దేశం. రైతుల ఆలోచన విధి విధానాల గురించి చర్చించడం, రైతు సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, జిల్లా అధికారులు మనోజ్ కుమార్, శ్రీనివాస్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, దయ్యాల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్లు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొనడం జరిగింది.



## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు): ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.






## అచేతన స్థితిలో ఉన్న బాధితుడికి 1.45 లక్షల సాయం

ధర్మపురి జులై 02 (ప్రజా మంటలు) : వెన్నుముకకు నిర్వహించిన శస్త్ర చికిత్స విఫలమవగా రెండు కాళ్ళు, ఓ చెయ్యి పనిచేయక పోవడంతో గత రెండేళ్ల నుండి మంచానికే పరిమితమైన ఓ బాధితుడి కుటుంబానికి ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.45 లక్షలు సాయం అందించారు. ధర్మపురి మండల కేంద్రానికి చెందిన డొంగరి సురేష్ గత కొన్ని సంవత్సరాలనుండి ఆటో నడుపుతూ బార్య, ఇద్దరు కూతుళ్లను పోషిస్తూ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు.సురేష్ కు రెండేళ్ల క్రితం వెన్నుముకకు సమస్య ఏర్పడడంతో ప్రభుత్వ సాయంతో సర్జరీ చేయించారు. దురదృష్టవశాత్తు సర్జరీ ఫెయిల్ అవడంతో రెండు కాళ్ళు, ఓ చెయ్యి పడిపోగా మంచానికే పరిమితమయ్యాడు.సురేష్ బార్య పద్మ కూలి పనులు చేస్తుండగా వచ్చే ఆదాయం ఇంటి అద్దె ,తిండి ఖర్చులకు కూడా సరిపోవడం లేదు.బాధితుల దీనస్థితిని ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్థానికుల ద్వారా తెలుసుకుని బాధిత కుటుంబానికి సాయం అందించాలని కోరుతూ జూన్ 3 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేశాడు.ఫేస్ బుక్ పోస్టుకు స్పందించిన దాతలు సురేష్ బార్య పద్మ బ్యాంకు ఖాతాకు రూ. 1.45 లక్షలు విరాళాలు పంపించారు. వాటిని స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆశిష్ తో కలిసి సురేష్ కుటుంబ సభ్యులకు ఇప్పించారు. ఈ సందర్భంగా రమేష్ తో పాటు సాయం అందించిన దాతలను సిఐ అభినందించారు.



## నూతన పోలీస్ చట్టాలు, సైబర్ నేరాలు, సామాజిక అంశాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు): పోలీస్ చట్టాలు, సైబర్ నేరాలు సామాజిక అంశాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే విధంగా పోలీస్ కళాబృందం మరింత చురుకుగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కళాబృందం సభ్యులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రస్తుత కాలంలో టెక్నాలజీ పెరుగుదలతో పాటు సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుతుందని ఈ యొక్క సైబర్ నేరాలు నివారణ గురించి ప్రజలకు అవగాహన పరచాలని అదేవిధంగా పోలీస్ చట్టాలు, సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత, మూఢనమ్మకాలు నివారణ, డయల్ 100 యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించే విధంగా చూడాలని కళ బృంద సభ్యులకు సూచించారు.

## రాష్ట్ర పీఎంపి అధ్యక్షుడిచే వైద్యురాలు నిర్మల నాగేందర్ దంపతులకు సత్కారం

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు): జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రానికి చెందిన పి.ఎం.పి. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజగోపాల్ చారి వైద్యురాలు నిర్మల నాగేందర్ దంపతులను సోమవారం వారి నివాసంలో కలసి శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు, అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## కోతులనడుమలో యూత్ క్లబ్ సమావేశం

ఎల్కతుర్తి జులై 01 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షులు భాష బత్తిని రాజేందర్ అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశంలో ఈ మధ్యకాలంలో యూత్ క్లబ్ ముగ్గురుసభ్యులు చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు సభ్యులందరూ మౌనం పాటించినారు. ప్రమాదవశాత్తు చనిపోయిన తడుగుల సమ్మయ్య కు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ గ్రూప్ ఇన్సూరెన్స్ లో ఒక లక్ష రూపాయలు చెక్కు రూపంగా సమ్మయ్య భార్య అయిన తడుగుల కొమరమ్మకు సభ్యులందరి సమక్షంలో ఇవ్వడం జరిగినది. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాం. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో సింగిల్ విండోస్ చైర్మన్ కేడీసిసిబి డైరెక్టర్ శ్రీపతి రవీందర్ గౌడ్, బి. దేవేందర్ రావు, బి. బాబురావు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు బి. రవీందర్ రావు ప్రధాన కార్యదర్శి టి. బిక్షపతి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ భవన్

**రాష్ట్ర అవసరాలతో పాటు..వాణిజ్య ప్రయోజనాలు**

**ఆదాయంతో పాటు..వసతుల కల్పనకు పెద్దపీట**

**పులువురు డెవలపర్స్‌తో చర్చిస్తున్నట్లు సమాచారం**




హైదరాబాద్,జూలై 1 (ప్రజా మంటలు): ఎన్నికల హడావిడి ముగియడంతో ఇక పాలనపై సిఎం రేవంత్, ఆయన మంత్రులు దృష్టి సారించారు. ఇప్పటికే ఢిల్లీలో మాకం వేసి కేంద్రమంత్రులతో పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించారు. వరుసగా కేంద్రమంత్రులతో సంప్రదించారు. ఈ క్రమంలో రోడ్లు,తదితర పనులకు సంబంధించి స్పష్టమైన హామీని పొందారు. అలాగే ఢిల్లీలో తెలంగా భవన్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మించాలని సిఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు. ఢిల్లీలో కొత్తగా నిర్మించనున్న తెలంగాణ భవన్‌ను 'అన్ని వసతులతో అత్యంత ఆధునికంగా నిర్మించేందుకు కార్యాచరణ చేపట్టారు. ఈ విషయంలో రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటర్ రెడ్డి అధికారులతో వరుస సమీక్షలు చేపట్టారు. అవసరమైతే తెలంగాణ భవన్ నిర్మాణానన్ని పేరున్న కాంట్రాక్టరలకు అప్పగించే ఆలోచన కూడా చేస్తున్నట్లు తెలిసింది. ఢిల్లీలో బహుళ అంతస్థులతో నిర్మించనున్న తెలంగాణ భవన్‌లో వాణిజ్య కార్యకలాపాలను అనుమతించాలని ఆలోచిస్తున్నట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నిర్మాణం, నిర్వహణ బాధ్యతలను ఓ ప్రైవేటు డెవలపర్‌కు అప్పగించాలని భావిస్తున్నట్టు ఉన్నతస్థాయి వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర అవసరాలకు కావాల్సినన్ని గదులు రాష్ట్రానికి ఇచ్చి మిగిలినదాంట్లో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించుకునేలా అనుమతించాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇందులో భాగంగా స్టార్ హోటళ్లతో సంప్రదింపులు జరుపుతున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఇదే జరిగితే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ భవన్ రూపుదిద్దుకోనుంది. ఇందులో తెలంగాణ నుంచి వెళ్లే సిఎం, మంత్రులు, అధికారులు, రాజకీయ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, తదితరులకు వసతి కల్పించేలా నిర్మాణాలు చేయాలని సంకల్పించారు. గతంలో ఉమ్మడి ఎపిలో ఎపి భవన్ ఇలాగే వసతులు కల్పించేది. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌ను ఏపీ, తెలంగాణల మధ్య గత మార్చిలో విభజించారు. మొత్తం 19.781 ఎకరాల విస్తీర్ణంలో ఏపీకి 11.536 ఎకరాలు, తెలంగాణకు 8.245 ఎకరాలు సమకూరాయి. ఈ మొత్తం ఆస్తి విలువ రూ.9,913.505 కోట్లుగా కేంద్ర హోంశాఖ ప్రకటించింది. తెలంగాణకు వచ్చిన వాటాకు వచ్చిన మూడెకరాల్లో శబరి బ్లాక్ ఉండగా, 5.245 ఎకరాల్లో పటౌడీ హౌస్ ఉంది. శబరి బ్లాక్ ఉన్న ప్రాంతంలో గవర్నర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు విడివిడిగా బ్లాక్‌లు నిర్మించాలని, మిగిలిన 5.245ఎకరాల్లో రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు, అధికారులు వెళ్లినప్పుడు ఉండేలా గదులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. టౌన్‌ప్లానింగ్ నిబంధనల ప్రకారం ఇక్కడ బహుళ అంతస్థులు నిర్మించుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్‌అండ్‌బీ అధికారులు రెండు-మూడు నమూనాలను రూపొందించారు. 24 అంతస్థులతో తెలంగాణ టవర్‌ను నిర్మించనున్నట్టు ఇటీవలే రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంటకరెడ్డి ప్రకటించారు. అయితే ఈ భవనాల నిర్మాణానికి దాదాపు రూ. 500 కోట్లకుపైగా ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. నిధుల కొరత ఉన్నందున ప్రైవేట్ డెవలపర్స్‌కు నిర్మాణ పనులు అప్పగించి పూర్తి చేయించే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. రాష్ట్ర అవసరాలకు అనుఉగణంగా సూట్‌లను, గదులను నిర్మించడంతో పాటు, మెయింటెనెన్స్ కోసం కొంత స్థలంలో వాణిజ్య సముదాయం కూడా నిర్మించే ఆలోచన చేస్తున్నారు. బిఆర్‌ఎస్ అధికారంలో ఉండగా దీని గురించి ఎక్కగా ఆలోచన చేయలేదు. స్థలాన్ని పంచుకోవాలన్న శ్రద్ద కూడా పెట్టలేదు. సిఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతుల చేపట్టాక చకచకా దీనికి సంబంధించిన పంపకాలు పూర్తి చేయించారు. అయితే దీనిని ఒక అధునాతన సముదాయంగా నిర్మించేందుకు అవసరమైన విధంగా ఆలోచనలు చేస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# పొత్తులను అపహాస్యం చేసి.. ఇప్పుడు అదే ఆధారం

**మోడీ పాలనలో అయోధ్య మొదలు అన్నీ లీకులే**

**నీట్, నీట్ యూజిసి పరీక్షలన్నీ లీకులే**

**రాజ్యసభలో విమర్శలు గుప్పించిన ఖర్గే**



న్యూఢిల్లీ,జూలై 1 (ప్రజా మంటలు): ప్రధాని నరేంద్ర మోడీ ఒకప్పుడు పొత్తులను అపహాస్యం చేశారని, ఇప్పుడు అదే పొత్తులపైనే ఆధారపడ్డారని ఎఐసిసి ప్రెసిడెంట్, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే చురకలంటించారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఖర్గే మాట్లాడారు. మోడీ సినిమాలో అన్ని లీకేజీలే ఉన్నాయని, నీట్ యూజీ లీక్ చేశారని, నీట్ పిజి రద్దు చేశారని, అయోధ్య రామాలయం పైకప్పు నుంచి వర్షపు నీరు లీక్ అయ్యిందని దుయ్యబట్టారు. ఏటా 20 లక్షల ఉద్యోగాల మాట హామీ ఏమైందని, మోడీ ఎన్నికల ప్రచారంలో అబద్దాలు చెప్పడంతో పాటు కుల, మత, భాషా పరంగా ప్రజలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు 200కు పైగా ప్రసంగాలు ఇచ్చారని, మోడీ 117 ఎన్నికల ప్రచార సభలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, కానీ ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు విపక్షాల అకౌంట్లు ఫ్రీజ్ చేశారని, విపక్షాల ప్రచారాన్ని ఎన్నో రకాలుగా అడ్డుకున్నారని, విపక్షాలను అణగదొక్కడం మోడీకి అలవాటుగా మారిందని ఖర్గే మండిపడ్డారు. చందా దేవో? దందా ఖరో మోడీ సర్కార్ నినాదంగా మారిందని, ఇడి, సిబిఐ, ఐటిని ఇష్టం వచ్చినట్టు కేంద్ర ప్రభుత్వం వాడుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వాలు పడగొట్టడం నేతలను కొనడం కామన్‌గా మారిందని, ప్రభుత్వాలను పడగొట్టడం ప్రజాస్వామ్యానికి అవమానం కాదా? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌లలో ప్రభుత్వాలను పడగొట్టారని, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని, కేజ్రీవాల్‌కు ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో అరెస్ట్ చేశారని, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు.

# తెలుగు రాష్ట్ర సమస్యలపై చిత్తశుద్ధి చాటాలి

**కేంద్రరాష్ట్రాల మధ్య మంత్రులు వారధిగా ఉండాలి**

**చేయాల్సిన పనులపై సమాచారం సేకరించాలి**








హైదరాబాద్,జూలై 1(ప్రజా మంటలు): తెలంగాణకు రెండు, ఎపికి ఒక కేంద్రమంత్రి పదవి దక్కింది. బిజెపికి చెందిన ఈ ముగ్గురూ బాధ్యతగా మాట్లాడడంతో పాటు పనిచేయాల్సి ఉంది. అలాగే టిడిపి నుంచి మరో ఇద్దరు మంత్రులు ఉన్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఐదుగురు మంత్రులు ఉన్నారు. వీరంతా విభజిత ఎపికి ఎంతమేరకు కృషి చేస్తారన్నది ముఖ్యం. రాజకీయాలు, రాజకీయ విమర్శలు పక్కన పెట్టి ముందుకు పోవాల్సిన అసవరం ఉంది. అలాగే తెలంగాణతో పాటు ఎపికి ఇచ్చిన హామీల విషయంలో బిజెపి అగ్రనాయకత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలి. విభజన హామీల్లో చాలా వరకు నెరవేరలేదు. అలాగే వాటిని నాన్చివేస్తూ మెల్లగా పక్కన పెడుతూ వచ్చారు. బిజెపిలో గతంతో పోలిస్తే బాగా పరివర్తన వచ్చింది. గతంలో నీతి,నిజాయితీలకు పెద్దపీట వేసేవారు. ఇప్పుడా అవకాశం ఇసుమంత కూడా నాయకత్వంలో లేదు. అధికారమే పరమావధి అన్న నీతిలో సిద్దాంతాలను సృష్టించుకున్నారు. వాటిచుట్టే పరిభ్రమిస్తున్నారు. చేసింది చిన్నపనయినా అతిశయం జోడించి ఆహా...ఓహో అన్న రీతిలో సాగుతున్నారు. ఈ క్రమంలో చేసిందే చెప్పాలి. చెప్పిందే చేయాలి. ఏదైనా చేయకపోతే ఎందుకు చేయలేదో చెప్పాలి. నాయకత్వం తన సచ్ఛీలతను చాటుకోవాలి. నోట్లరద్దు,జిఎస్టీ, పెట్రో బాదుడు వల్ల కలుగుతున్న దుష్ఫలితాలను చర్చించాలి. చర్చకు అవకాశం ఇవ్వాలి. ప్రజాభీష్టం మేరకు నడుచు కోవాలి. అప్పుడే సమావేశాలకు ప్రాధాన్యం ఉంటుంది. ప్రజల్లో ఉన్న నిరసనలను, అసంతృప్తులను పక్కన పెట్టి అతిశయాలను ప్రచారం చేసుకోవడం.. సరికాదు. అలాగే నాటి ఎన్డీఎ కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు ఇప్పుడు ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్నారు. ఆయన కూడా విభజన సమస్యలతో పాటు అనేక సమస్యల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాల్సి ఉంది. ఇకపోతే రాజకీయ ఎజెండాతో బిజెపి కార్యక్రమాలు సాగుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసు కునే ప్రయత్నం చేయాలి. ప్రజల జీవనస్థితిగతులను పరిశీలించాలి. అలాకాకుండా పైన నిర్ణయాలు ప్రకటించి అమలు చేయడం ద్వారా ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో కూడా తెలుసుకోవాలి. కేవలం ఎదుటి పార్టీలను విమర్శించడమే రాజకీయం కాదు. ముఖ్యంగా తెలంగాణలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అదేపనిగా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారే తప్ప బిఆర్‌ఎస్ చేసిన తప్పులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పడం లేదు. ఇన్ని ఏళ్లలో బీజేపీ ఎన్నో ఉత్థాన పతనాలను చూసింది. అలాగే, బీజేపీ రాజకీయాలూ ఎంతో మారాయి. అప్పట్లో అయోధ్య, కాశీ, మధుర, కశ్మీర్‌లో 370 అధికరణ రద్దు ఎజెండాగా ఉన్నాయి. అయోధ్యలో ఆలయ నిర్మాణాన్ని మోదీ సాకారం చేశారు. కశ్మీర్‌లో అధికరణ 370ని రద్దు చేశారు. కాశీ, మధురలకు ప్రాధాన్యం లభించింది. ఇవే తాము సాధించిన విజయాలుగా ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఇవి పరిష్కారం చేయడంతో పాటు ప్రజల సమస్యలను ఎజెండాగా తీసుకోవాలి. తెలంగాణతో పాటు ఎపికి ఎలాంటి ప్రాధాన్యం ఇచ్చారో చెప్పాలి. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలి.అందుకే బిజెపి నేతలు ఆత్మపరిశీల నకే ప్రాధాన్యం ఇవ్వాలి. యూపీఏ పదేళ్ల హయాంలో జరిగిన అవినీతి కుంభకోణాలు, ఆరోపణలు, జనాందోళనలు మోదీకి అనుకూలంగా మారాయి. 2014లో పార్టీ అధికారంలోకి వచ్చింది. 2019లో పార్టీని రెండోసారి అధికారంలోకి తీసుకొచ్చిన మోదీ.. ఇప్పుడు మూడోసారి ఎన్‌డిఎను అధికారంలోకి తీసుకుని రాగలిగారు. ఇప్పుడు ప్రజలు ఓ రకమైన హెచ్చరిక చేస్తూ అధికారం కట్టబెట్టారు. బీజేపీలోకి కొత్త రక్తం, కొత్త తరం వచ్చింద నడానికి ఈ మార్పులే ఉదాహరణ. ఈ క్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలపై సమీక్షలు చేయాలి. ప్రజల నుంచి సమచారాం తెప్పించుకోవాలి. రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య కేంద్రమంత్రులు వారధిగా నిలవాలి. అప్పుడే ప్రజలు కూడా నమ్ముతారు.

# అమ్మ జన్మనిస్తే..డాక్టర్ పునర్జన్మ

**ప్రాణదాతలు మన వైద్యులు**




విజయవాడ,జూలై 1(ప్రజా మంటలు): అమ్మ మనకి జన్మనిస్తే.. ఏవైనా ఆరోగ్య సమస్యల నుంచి కాపాడి డాక్టర్స్ మనకి పునర్జన్మని ఇస్తారు. అలాంటి వైద్యులు మన జీవితాల్లో చాలా ముఖ్యం. ఏదైనా జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి పరుగెత్తుతాం, మరేదైనా ఆరోగ్య సమస్య అయినా ఆయన దగ్గరికే, యాక్సిడెంట్స్, ఏవైనా ప్రమాదాలు ఏ ఆరోగ్య సమస్యల నుంచైనా మనల్ని కాపాడతారు వైద్యులు. అందుకే వారికి సంఘంలో ఎక్కువ గౌరవం ఉంటుంది.కరోనా మహమ్మారి లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు మరువలేనివి. తమ ప్రాణాలను లెక్కచేయకుండా మరీ పేషెంట్స్ ప్రాణాలను కాపాడారు వైద్యులు. సాధారణంగా ఓ రోగం తగ్గాలంటే మందులు అవసరం.. కానీ దాని నుంచి పూర్తిగా కోలుకోవాలంటే వైద్యుల సహకారం అవసరం. వారిచ్చే ధైర్యంతోనే పేషెంట్స్ త్వరగా ఆరోగ్య సమస్యల నుంచి బయట పడతారు.చాలా మంది వైద్యులు ఎంతో చదివి కూడా మరెంతో జ్ఞానాన్ని సంపాదించి పేదవారికి వైద్యం చేసేవారు ఉన్నారు. ఉచితంగానే వైద్యం చేసి వారి ప్రాణాలను కాపాడతారు. ఇలాంటి వైద్యులంతా మానవ రూపంలోని దేవుళ్ళే. మహమ్మారి సమయంలో ఇలాంటి వైద్యులెందరో వేలాది ప్రాణాలను కాపాడారనే చెప్పొచ్చు. డాక్టర్స్ డే సందర్భంగా వారు మన ప్రాతఃస్మరణీయులు అనడంలో సందేహం లేదు.

# బైడెన్ నాయకత్వంపై అనుమానాలు

**మిషెల్ ఒబామా కోసం కొందరు పట్టు**



వాషింగ్టన్,జూలై 1 (ప్రజా మంటలు): అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా జో బైడెన్ స్థానంలో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా భార్య మిషెల్ ఒబామాను బరిలో నిలుపుతారనే ఊహాగానాలు వెలువడు తున్నాయి. బైడెన్‌కు వయసు మీదపడడం, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి చర్యల కారణంగా ఆయన స్థానంలో గట్టి నేతకోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల జరిగిన తొలి ప్రెసిడెన్షియల్ డిబేట్‌లో బైడెన్ పలుమార్లు తడబాటుగా మాట్లాడటంతో ఆ పార్టీలో ఆందోళన వ్యక్తమవుతోంది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన డిబేట్‌లో బైడెన్ తేలిపోయారనే విమర్శలు వస్తున్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని డెమొక్రాట్లు ఆందోళన చెందుతున్నారు. అధ్యక్ష రేసు నుంచి బైడెన్ తప్పుకోవా లనే డిమాండ్లు వస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మూడు నెలలు ముందు ఆగస్టులో జరిగే డెమొక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్‌లో ఆ పార్టీ అభ్యర్థిగా మిచెల్ ఒబామాను ప్రకటించే అవకాశాలు ఉన్నాయని డెమొక్రాట్లు అభిప్రాయపడుతున్నారు. 'తొలి డిబేట్‌లో బైడెన్ ఘోరంగా విఫలమయ్యారు. ఆయన తీరుతో దేశవ్యాప్తంగా డెమొక్రాట్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. డెమొక్రాటిక్ అభ్యర్థిగా బైడెన్‌ను తొలగించి మిచెల్ ఒబామాను బరిలో నిలపాలి. ఆగస్టులో జరిగే డెమొక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్‌లో ఈ మార్పు జరుగుతుంది' అని యూఎస్ సెనెటర్ టెడ్ క్రజ్ పేర్కొన్నారు. డెమొక్రాటిక్ అభ్యర్థిగా బైడెన్ ఉండబోరని రిపబ్లికన్ పార్టీకి చెందిన సౌత్ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హేలీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. డిబేట్‌లో బైడెన్ మాట్లాడిన తీరు చూసినవారంతా షాకయ్యారని వివేక్ రామస్వామి అభిప్రాయపడ్డారు. అయితే ఉపాధ్యక్షస్థానంలో ఉన్న కమలా హ్యారిస్ విషయంలోనూ కొందరు ప్రస్తావిస్తున్నారు. అమెరికాకు బలమైన నేత కావాలన్న అభిప్రాయం ఇప్పుడు ప్రజల్లో కూడా వస్తోంది.

# ఎన్నికల వాగ్దానాలు చిత్తశుద్ధితో అమలు

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

(రామ కిష్టయ్య సంగన భట్ల)



ధర్మపురి జులై 02 (ప్రజా మంటలు) : కాంగ్రెస్ కేంద్ర నాయకుల ఆధ్వర్యంలో శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు చేసిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని, సుమారు 22 లక్షల విలువగల 19 కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సంధ్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటిలలో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,%ఎ%ఆరోగ్య శ్రీ పరిధి 10లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని, త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణం చేసి వారికి అందించడం జరుగుతుందనీ, రాష్ట్ర ప్రభుత్వం పెద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందనీ ఈ సందర్భంగా తెలిపారు. సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండలానికి చెందిన సుమారు 22 లక్షల రూపాయల 19 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం నుండి సంబంధిత దరఖాస్తులు మంజూరీకి నోచుకో లేదని, పెళ్లి జరిగిన ఆరు మాసాల్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉండగా, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దరఖాస్తులు సమర్పించ బడక తిరిగి ఇవ్వబడినాయని, వాటి విషయంలో అన్యాయం జరగకుండా సీఎం దృష్టికి తీసుకెళతా మన్నారు. డిప్యూటీ తహశీల్దార్ సుమన్, జక్కు రవీందర్, వేముల రాజేశ్, చీపురు శెట్టి రాజేశ్, సీపతి సత్యనారాయణ, ప్రసాద్, సుధాకర్, సుముఖ్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధ్యయనానికి ఇతర రాష్ట్రాలకు బృందాలు
- బడ్జెట్‌లో నిధుల కేటాయింపు చేయిస్తాం
- ఔటర్, ఆర్ఆర్ఆర్ మధ్యన నిర్మాణంపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలి
- అధికారుల సమీక్షలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క
- హాజరైన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్ (ప్రజా మంటలు):
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఇతర రాష్ట్రాలకు అధికారులను పంపించి అధ్యయనం చేయించి త్వరగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క హౌజింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ఈ ఏడు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హౌజింగ్, రెవెన్యూ, ఐ అండ్ పిఆర్ శాఖల అధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షించారు. ఇతర రాష్ట్రాల్లో పేదలకు అక్కడి ప్రభుత్వాలు నిర్మిస్తున్న ఇండ్ల నమూనాలు, లబ్ధిదారుల ఎంపిక విధానం గురించి ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సూచించారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున ఇందిరమ్మ ఇండ్లకు సోలార్ విద్యుత్ ఏర్పాటు తప్పనిసరి అని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఇండ్ల నిర్మాణ సమయంలో కచ్చితంగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరబాద్ మహానగరం శర వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆవుటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ ఇండ్ల నిర్మాణంపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలన్నారు. మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయాల్సిన బాధ్యత హౌజింగ్ శాఖపై ఉందని గుర్తు చేశారు. ఎస్ ఆర్ నగర్, బర్కత్‌పుర, కూకట్‌పల్లి, ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరిన విషయాన్ని ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన హౌజింగ్ బోర్డు ఇండ్ల ఏర్పాటుకు రెవెన్యూ శాఖ నుంచి భూమిని సేకరించుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం చేయడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఇండ్లు నిర్మాణం చేయడానికి కావాల్సిన భూమి కొరకు హౌజింగ్ శాఖ నుంచి రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. రాష్ట్రంలో చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం హౌజింగ్ శాఖ అధికారులు మూడు బృందాలుగా ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నట్టు అధికారులు డిప్యూటి సీఎంకు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రంలో చెన్నై, కర్ణాటకలో బెంగళూర్, మహారాష్ట్రలో ముంబాయి నగరాలకు హౌజింగ్ శాఖ అధికారులు వెళ్లి ఇండ్ల నిర్మాణం, లబ్ధిదారులు ఎంపిక, లబ్ధిదారులకు ఉండాల్సిన అర్హత తదితర విషయాలపై సమగ్రంగా అధ్యయనం చేసి వచ్చిన తరువాత ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని డిప్యూటి సీఎంకు తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల గురించి ఆరా తీశారు. ఇప్పటి వరకు నిర్మాణమైన ఇండ్లు, ఇంక పూర్తి కావాల్సిన ఇండ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీహెచ్ఎంసి పరిధిలో గత ప్రభుత్వం లక్ష ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకొని 69 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసి 65 వేల ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిందని అధికారులు వివరించారు. మిగత ఇండ్ల నిర్మాణం ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. డిజిటల్ భూ సర్వే చేయడానికి నిధులను ఇవ్వాలని అధికారులు డిప్యూటి సీఎంను కోరారు. సంపద సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులను సమీకరించడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ సుల్తానియా, నవీన్ మిట్టల్, తదితరులు పాల్గొన్నారు.





# నాగర్‌కర్నూల్‌లో కూలిన మట్టిమిద్దె

- నలుగురు మృతి

నాగర్ కర్నూల్ జిల్లా జులై1(ప్రజా మంటలు):
రెండు రోజులుగా కురుస్తున్న వానలకు నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలో తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో పాత మిద్దె కూలడంతో ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందారు. ఒక గదిలో ఐదుగురు నిద్రిస్తుండగా పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ సంఘటనలో పద్మ (26) పప్పీ(9), వసంత(6), విక్కీ(10నెలలు) పైకప్పు శిథిలాల కింద మృతి చెందారు. గొడుగు భాస్కర్ (27) గాయాలతో బయటపడ్డాడు. చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై మంత్రి జూపల్లి కృష్ణారావుగ్ర్భ్భాంతి వ్యక్తం చేశారు. ఇళ్లు కుప్పకూలి ఇంట్లో నిద్రిస్తున్న పద్మతోపాటు ఆమె ఇద్దరు కుమార్తెలు తేజస్విని, వసంత, కుమారుడు రిత్విక్ చనిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం రాత్రి కుండపోత వర్షం పడటంతో.. ఇళ్లు కుప్పకూలిందని అధికారులు మంత్రికి వివరించారు. మృతుల కుటుంబానికి మంత్రి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. తీవ్రంగా గాయపడిన భాస్కర్ కు సరైన వైద్య చికిత్స అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబ యజమాని భాస్కర్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం పరామర్శించారు. భాస్కర్ ను ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. భాస్కర్ ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ పరంగా మృతులకు 4 లక్షల నష్టపరిహారాన్ని అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. భాస్కర్ కు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కలెక్టర్ ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో మరమ్మతుల కావలసిన వివరాలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు ఇతర వైద్యులు, ఆర్డీవో, నాగర్ కర్నూల్ తాహసిల్దార్ తదితరులు ఉన్నారు. మృతుల కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ నుంచి హుటాహుటి జిల్లా ఆసుపత్రికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. గొడుగు భాస్కర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మృతుల అంత్యక్రియలకు ఎమ్మెల్యే 20వేల సహాయం అందజేశారు.



## భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో

# అగ్నిప్రమాదం

### నివేదిక కోరిన డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం,జూలై1 (ప్రజా మంటలు):
మణుగూరు–పినపాక మండలాల సరిహద్దున ఉన్న భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మధిర క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో జెన్కో థర్మల్ డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. పిడుగుపాటు వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో వాటిల్లిన నష్టం వివరాలను అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్కకు బీటీపీఎస్ అధికారులు పలు విషయాలు వివరించారు. అగ్నిప్రమాదం వ్యాప్తి చెందకుండా కేవలం గంటలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అధికారులు తెలిపారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం నుంచి ÷ర్ ఇంజిన్లు తెప్పించి మంటలను అదుపు చేసినట్లు వివరించారు. అగ్నిప్రమాదాన్ని తనిఖీ చేసేందుకు సోమవారం భోపాల్ నుంచి బీహెచ్ఈఎల్ బృందం రానున్నట్లు చెప్పారు. బీహెచ్ఈఎల్ నిపుణులు పరిశీలన అనంతరం నష్టానికి సంబంధించిన పూర్తి అంచనా వివరాలు రానున్నట్లు డిప్యూటీ సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ అగ్నిప్రమాదంపై సమగ్ర నివేదిక తయారు చేసి అందించాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశించారు. పిడుగుపాటుతో బీటీపీఎస్ మొదటి యూనిట్‌కు చెందిన జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మంటలు వ్యాపించాయి. దీంతో ముందస్తుగా మొదటి, రెండో యూనిట్లను షట్‌డౌన్ చేశారు. ÷ర్ ఇంజిన్లతో మంటలు అదుపు చేయడం సాధ్యం కాకపోవటంతో పెద్దఎత్తున ఫోం కెమికల్ ఉపయోగించారు. బీటీపీఎస్ సిబ్బంది, కార్మికులు, అగ్నిమాపక సిబ్బంది గంటన్నరపాటు శ్రమించి మంటలు అదుపు చేశారు. ప్రమాద సమయంలో కార్మికులు, ఉద్యోగులు అక్కడ లేకపోవటంతో ప్రాణనష్టం తప్పింది. జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవటంతో కోట్ల రూపాయల్లో నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భోపాల్ బృందం పరిశీలన అనంతరం దీనిపై తుది నివేదిక రానుంది.

# రాహుల్ క్షమాపణ చెప్పాలి

- అమిత్‌షా డిమాండ్
- కొత్త చట్టాలతో బాధితులకు రక్షణ
- విపక్షాలది అనవసర రాద్ధాంతమని వ్యాఖ్య



న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
కొత్త నేర, న్యాయ చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు.
ఆదివారం అర్ధరాత్రి నుంచి అవి అమల్లోకి వచ్చిన తరుణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వాటిపై విపక్ష నేతలు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత దేశానికి పూర్తిస్థాయి స్వదేశీ న్యాయవ్యవస్థ లభించిందని అమిత్ షా వెల్లడించారు. అందులోని నిబంధనలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్‌కాలం నాటి పలు సెక్షన్ల స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చామని తెలిపారు. మహిళలపై హింసకు సంబంధించిన నేరాలపై మాట్లాడుతూ.. బాధితురాలి ఇంటివద్దే ఆమె వాంగ్మూలం రికార్డు చేసేందుకు కొత్త చట్టాలు అనుమతిస్తాయని, ఆన్‌లైన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునే వీలు ఉందని గుర్తుచేశారు. "మూకదాడులకు సంబంధించి ఇంతకాలం ప్రత్యేక నిబంధన ఏదీ లేదు. వీటిలో దానిని నిర్వచించాం. రాజద్రోహం అనే పదాన్ని తొలగించాం. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలు శిక్షార్హమైనవి" అని వెల్లడించారు.కొత్త చట్టాల కింద అర్ధరాత్రి 12.10 గంటలకు గ్వాలియర్‌లో తొలి కేసు నమోదైందని, అది ద్విచక్ర వాహన దొంగతనానికి సంబంధించినది హోం మంత్రి తెలిపారు. దీనికి ముందు దిల్లీలో వీధి వ్యాపారిపై తొలి కేసు నమోదైందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తాజాగా దానిపై మంత్రి స్పష్టత ఇచ్చారు."కొత్త న్యాయ చట్టాలపై విపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. వాటిపై లోక్‌సభలో 9.30 గంటలు, రాజ్యసభలో 6 గంటలు చర్చించాం. నాలుగు సంవత్సరాల చర్చ తర్వాతే వాటిని తీసుకువచ్చాం. కొత్త చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుంది. నేర విచారణ నిర్దిష్ట సమయంలో పూర్తవుతుంది. వాటిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. అలాగే తమ అభిప్రాయాలు చెప్పాలని ఎంపీలకు లేఖ కూడా రాశా" అని అమిత్ షా తెలిపారు. గతంలో పోలీసుల హక్కులకు రక్షణ ఉందని, ఇప్పుడు ఫిర్యాదు చేసిన, బాధిత వ్యక్తి హక్కులకు కూడా రక్షణ లభిస్తుందని చెప్పారు. బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే, తాము న్యాయానికి పెద్దపీట వేశామని మరోసారి గుర్తు చేశారు.మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) అమల్లోకి వచ్చాయి.



## ఇంటింటా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

భీమదేవరపల్లి జూలై 01 (ప్రజామంటలు):
శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారి దివ్య పాద పద్మముల సాక్షిగా మండలంలోని ముత్తారం, హవల్దార్ పల్లి, గొల్లపల్లి గ్రామాలలో భగవద్గీత ప్రచార కార్యక్రమంలో భాగంగా భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార ప్రబోధ సేవ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, శ్రీదేవి దంపతులు తదితరులు పుస్తకాలను ఇంటింటికి వెళ్లి అందించారు. ప్రతి మానవుడు తాను చేసిన కర్మ ప్రతిఫలాన్ని తప్పక అనుభవిస్తాడని కర్మయోగం విశిష్టత గురించి తెలియజేసే త్రైత సిద్ధాంత భగవద్గీత మాత్రమేనని ప్రచార ప్రబోధ సేవ సమితి సభ్యులు తెలిపారు. జీవాత్మ పరమాత్మల విషయాన్ని శాస్త్రీయంగా తెలుసుకోవడానికి భగవంతుడు అందించిన ఏకైక జ్ఞానమార్గం భగవద్గీత గా పేర్కొన్నారు.

# సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్- 2025 (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్)

## పరీక్ష కొరకు ఉచిత శిక్షణకు జులై 03 చివరి తేదీ

జగిత్యాల జులై 01 (ప్రజామంటలు):
జిల్లా లోని డిగ్రీ పాసైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులుసివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం ఈ నెల 3వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవలని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ సైట్ "ఊఊఊ.స్త్రఎఠ్రబఎఎఠతిఎ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ' లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోచింగ్ తరగతులు 18- 07-2024 నుండి 18-4-2025 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణలో మొత్తం 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా, అందులో 100 మందికి గాను 07.07.2024న నిర్వహించే ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారని, మరో 50 మంది అభ్యర్థులను ఇంతకు ముందు యు పి ఎస్సి ద్వారా నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని నేరుగా తీసుకొనబడుతారని, వారు సంబంధిత పత్రాలతో తేది 03-07-2024లోగా టి.జి.బీ.సీ. స్టడీ సర్కిల్ లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ 500059 దరఖాస్తును సమర్పించాలని సూచించారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ మరియు భోజన మరియు రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5000/- మరియు రూ.5000/-లను బుక్ ఫండ్ నిమిత్తము ఒక్కసారి ఇవ్వబడును. గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించి నట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ హైదరాబాదులో ఉండున ని సూచించారు. కావున అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.వివరాలకు 0878-2268686 నంబరును సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లారెడ్డి పదవీ విరమణ



భీమదేవరపల్లి జూన్ 01 (ప్రజామంటలు) :
ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని వరంగల్ పశ్చిమ నియోజవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముల్కనూర్ శ్రీ సాయి గార్డెన్ లో గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ రాజమల్లారెడ్డి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదము అందజేసి ఘనంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ,రాజమల్లారెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ మల్లారెడ్డి ఉద్యోగరీత్య ఏండ్లుగా సుదీర్ఘ సేవలందించారని కొనియాడారు. ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎంతటి ప్రభుత్వ ఉద్యోగికి అయినా పదవీ విరమణ తప్పదని ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ రాజమల్లారెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పలువురు వక్తలు అన్నారు. గత 17 సంవత్సరాలుగా భీమదేవరపల్లి మండలంలో తనదైన శైలితో ముందుకు వెళ్తూ అందరి నోటా శభాష్ బాపు అనిపించుకొని బాధ్యతలు చేసిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లారెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో పలువురు ఆయన చేసిన సేవలను కొనియాడారు.





ఆర్డబ్ల్యూఎస్ ఏ రాజమల్లారెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ ,ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ ,జెడ్పిటిసి వంగ రవీందర్, ఆర్డబ్ల్యూఎస్ సిరిసిల్ల ఎస్ ఈ రవీందర్ ,మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపీడీవో వీరేశం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుభాష్ రెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు , వివిధ పార్టీల నాయకులు , మండల పాత్రికేయులు, రెడ్డికుటుంబసభ్యులు ,స్నేహితులు, సన్నిహితులు, తదితరులు హాజరై సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com